సీపీఐ(ఎం) సానుభూతి పరుడు ఎల్లయ్య మృతి

● సంతాపం తెలిపిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) సానుభూతిపరుడు పట్టణంలోని సుందర్‌నగర్‌కు చెందిన చెరుకుపల్లి ఎల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం ప్రకటించిన వారిలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, పెయింటింగ్. అధ్యక్షులు. మంద రాజు, కురుమేడు సోములు, వల్లభట్ల సురేందర్, శివ, మల్లయ్య, క్రాంతి, బాలకృష్ణ, ఎల్లయ్య, సతీషు తదితరులు ఉన్నారు.

ఘనంగా పోషణ మాసం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

పట్టణ కేంద్రంలో నార్కట్‌పల్లి మెడికల్ కళాశాల బాబాసాహెబ్ లక్ష్మణ్ సింగ్ కూడగి ఆధ్వర్యంలో చర్లపల్లి అంగన్వాడీ సెంటర్లలో పోషణమాస కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెచ్‌ఓడి డా. మారుతి శర్మ మాట్లాడుతూ ఇంట్లో వాడుకునే నిత్యావసరాలనుండి అతి తక్కువ ఖర్చుతో పోషకాహారం ఎలా తీసుకోవాలో సూచించారు. అదేవిధంగా చర్లపల్లి వార్డ్ కౌన్సిలర్ రవి మాట్లాడుతూ అందరూ పోషక ఆహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.దేవ కుమారి, డా మోహిత్, డా.కీర్తి రెడ్డి, డా యామిని,డా శ్రీనిజ, ఓం ప్రకాష్,హెల్త్ అసిస్టెంట్స్ గడ్డం రమేష్, గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్ సృజన, ఐసీడీసీ సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడి టీచర్ పుష్పకళ, సిస్టర్స్ నాగేంద్రమ్మ, అండాలు, ఆశాలు పాల్గొన్నారు.

సర్వర్ డౌన్



● మీసేవ కేంద్రంలో మోరాయిస్తున్న కంప్యూటర్లు ● పలు రకాల సేవలకు అంతరాయం
● ఇబ్బంది పడుతున్న ప్రజలు ● జిల్లాలో 138 మీసేవ కేంద్రాలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కొద్ది రోజులుగా జిల్లాలోని మీసేవ కేంద్రాల సేవలకు అంతరాయం కలుగుతోంది. కేంద్రాల్లోని కంప్యూటర్లు మొరాయిస్తున్నాయి. ప్రస్తుతం ఏ ధ్రువీకరణ పత్రం కావాలన్న మీసేవ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా రైతులకు ధరణికి విద్యార్థులకు కులం, ఆదాయ సర్టిఫికెట్లకు సంబంధించి మీసేవ ద్వారానే అంద జేస్తుంటారు. మీసేవలో సైతం సుమారు 350 రకాలకు పైగా సేవ లు అందిస్తున్నారు. కొద్దిరోజులుగా సర్వర్ సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కార్మిక కార్డుల కోసం అనేక మంది దరఖాస్తు చేసుకోగా, ధ్రువీకరణ పత్రాలు రావడం లేదు. సర్వర్ ఓపెన్ అయి దరఖాస్తు చేసుకున్నప్పటికీ సంబంధిత కార్యాలయాల్లో చూపడం లేదు. జిల్లాలో మొత్తం 138 మీసేవ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇందులో ప్రభుత్వ కేంద్రాలు 3, టీజీటీఎస్ కేంద్రాలు 121, టీజీ ఆన్లైన్ కేంద్రాలు 14 వరకు ఉన్నాయి.

రిజెక్ట్ అవుతున్న అర్జీలు.....

జిల్లా కేంద్రంలోని కొన్ని మీసేవ కేంద్రాల్లో వెబ్ సైట్స్ ఓపెన్ కావడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు. ఈ మేరకు తహసీల్దార్లు, మీసేవ నిర్వాహకులకు గత వారానికి పైగా ఆన్లైన్లో సమర్పించిన అర్జీలు సర్వర్ ప్రాబ్లమ్ వల్ల చూపడం లేదని, ఆ సమయంలో సమర్పించిన దరఖాస్తు లను మరోసారి ఆన్లైన్ చేయాలని తహసీల్దార్ కార్యాలయాల నుంచి మీసేవ కేంద్రాలకే సమాచారం వస్తుంది. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటే ఒక్కో ధ్రువీకరణ పత్రానికి డబ్బు చెల్లించాల్సి వస్తుందని బాధితులు వాపోతున్నారు. కాగా, కొందరు దరఖాస్తుదారులకు మీసేవ సెంటర్ నుంచి మీ దరఖాస్తు సర్వర్ డౌన్ వల్ల కనిపించడం లేదని, మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి? అని వారి ఫోన్లకు మెస్సేజ్ వస్తే మాత్రం డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు. కానీ, చాలా మందికి మెస్సేజ్ లు కావటం లేదని ఏ ధ్రువీకరణ పత్రమైన 50 నుండి 100 రూపాయల వరకు తీసుకుంటున్నారు. దీంతో బాధితులు మళ్లీ చెల్లించి దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయినా సర్వర్ సమస్యతో తరచూ రిజెక్ట్ కావడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

అత్యవసరం ఉన్నవారికి ఇబ్బందులే...

బర్త్, ఇన్కమ్, క్యాస్ట్ తదితర సర్టిఫికెట్లు అత్యవసరంగా ఉన్నవారికి సమస్యలు తలెత్తుతున్నాయి. జిల్లాలోని మీసేవ కేంద్రాల ద్వారా దాదాపు 350 రకాల సేవలు అందిస్తుండగా, సుమారు 20 రకాలకు సంబంధించి సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో ఎక్కువగా సర్టిఫికెట్లకు సంబంధించినవే కావడంతో అవి సకాలంలో అందక ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో దాదాపు 4 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది.

ధరణి దరఖాస్తులు సైతం..

భూ ప్రక్షాళన కోసం గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చింది. ఏవైనా సమస్యలుంటే పరిష్కా రానికి ధరణిలో కొన్ని మార్పులు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్‌ఓఆర్ చట్టాన్ని తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆ చట్టానికి సంబంధించి ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో దరఖాస్తు లు స్వీకరించడం లేదని కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. అయితే, ధరణి దరఖాస్తులు ఒక సమయంలో స్వీకరిస్తున్నారని, మరో సమయంలో స్వీకరించడం లేదని కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. దీంతో రైతులు కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

రెండవసారి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు...
రాజశేఖర్ (మీ సేవ ఏవో)

సర్వర్ సమస్య వల్ల మీసేవ కేంద్రాలలో కొన్ని దరఖాస్తులు ఆన్లైన్లో కనిపించడం లేదు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్య. త్వరలోనే పరిష్కారం అవుతుంది. దరఖాస్తుదారుడు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఈనెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు సమస్య ఉన్న ఈ వారం రోజులు దరఖాస్తు చేసిన దరఖాస్తులు తాసిల్దారి కార్యాలయంలో కనిపించడం లేదు. మీసేవ కేంద్రాలలో ఉన్న అటాచ్మెంట్స్ తిరిగి మళ్లీ సంబంధిత కార్యాలయాలకు పంపిస్తారు. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే ఈడిఎం (ఈ డిస్ట్రిక్ట్ మనేజర్) కి కాల్ చేయండి. వాళ్లతో ఈడియం మాట్లాడతారు. ప్రతి మీసేవ సెంటర్లో ఈడీఎం నెంబర్ డిస్ప్ చేసి ఉంటుంది.

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును
యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



● రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలి
● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికణ పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగు నీరు, తాగునీరు అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు విషయంలో కాలువలు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నదని , కాల్వల పనులు పెండింగ్ ఉన్నయని, పనులు పూర్తయిన కాలువలకు లైనింగ్, సీసీ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలు పూర్తి చేసి, నార్కట్‌పల్లి మండలానికి నీళ్లు అందించాలని కోరారు. వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నాయన్నారు. పంట నష్టపరిహారం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు ఆస్తులు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రూ.2లక్షల రుణమాఫీ అర్హులైన రైతులందరికీ వర్తింపజేయాలని కోరారు. మూడు విడతలుగా చేసిన ప్రభుత్వం నేటికీ స్పష్టమైన ప్రకటన చేయకుండా రైతులకు బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిప్పడం సరికాదన్నారు. మండలంలో ఇప్పటికీ చాలామంది రైతుల ఖాతాల వివరాలు ఆన్ లైన్‌లో చూపడం లేదని వాటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, పెంజర్ల సైదులు, యస్ ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు చెర్కు పెద్దులు, అరూరి శ్రీను, నాయకులు చింతపల్లి బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలి



● ఏడీఏ దేవ్‌సింగ్

నవతెలంగాణ- వేములపల్లి

ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని ఏడీఏ దేవ్ సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని ఫర్టిలైజర్ షాపుల యజమానులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షాపులో స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. యూరియాను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు వికరించినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు రైతులకు అందివ్వాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు తెగుళ్ల నివారణకు మందులు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ ఋషెంద్రమని, ఏఈవోలు నితిన్ నాయక్, బంటు సంతోష్ ,గోలి మలుసూర్, డీలర్లు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,సైదులు, రఘుమా రెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాతలే ఉపాధ్యాయులు

● ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-శాలిగౌరారం

నవ సమాజ నిర్మాతలే ఉపాధ్యాయులు అని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలో పనిచేస్తూ ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డులు అందుకున్న 18 మంది ఉపాధ్యాయులను శనివారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదే అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల బలోపేతం కోసం అన్ని చర్యలు కాంగ్రెస్ చేపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో అరువేలా కోట్ల రూపాయలు, పాఠశాల మైనర్ రిపేరింగ్‌ల కోసం బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు..

స్కూల్‌బ్యాగులు , నోటుబుక్స్ పంపిణీ



నవతెలంగాణ -చిట్యాల

మండలంలోని నేరడ ఎంపీపీఎస్ పాఠశాల పిల్లలందరికీ కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి చరణ్ శనివారం స్కూల్ బ్యాగులు, నోటుబుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు , ఉపాధ్యాయ బృందం కస్తూరి ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు వీరమల్ల కార్తీక్ ,పెంటయ్య, మహేష్, నరేందర్ రెడ్డి ,నవీన్ రెడ్డి ,ఎలిజాల శీను పాల్గొన్నారు.

చేనేత, పవర్ లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీదర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో చేనేత పవర్‌లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిని కలిసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ చేనేత, పవర్ లూమ్ కార్మికులకు అంత్యోదయ కార్డులు, ఇవ్వాలని ఇండ్లు లేని పేద కార్మికులకు 120 గజాల స్థలం ఇచ్చి కేంద్రం రూ. 5 లక్షలు, రాష్ట్ర 500000 మొత్తం రూ. 10 లక్షలు ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన త్రిఫ్ట్ పండు, చేనేత మిత్ర, చేనేత బీమా లాంటి సంక్షేమ పథకాలను అమలు జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. మార్కెట్ లేక పేరుకుపోయిన వస్త్రాల ను కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించి బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ల జిల్లా నాయకులు గంజి నాగరాజు, పసునూరి యోగానందం గంజి బిక్షం సూరపల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో నీటి కుక్కల సందడి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

అరుదుగా కనిపించే నీటి కుక్కలు శనివారం దర్శనమిచ్చాయి.నాగార్జునసాగర్ డ్యామ్ దిగువన ఉన్న ఆంజనేయ స్వామి పుష్కరఘాట్ సమీపంలో కలియ దిరుగుతూ చూపరులను కనువిందు చేశాయి.అరుదుగా కనిపించే ఈ జంతువులు నీటిలో ఉండే చేపలను ఆహారంగా తీసుకొని నీళ్ల లోపల, నీటి బయట జీవిస్తాయి. ఉభయ చర జీవులు ఇవి. రెండేళ్ళ క్రితం ఒకసారి సాగర్ జలాల్లో నీటికుక్కలను గుర్తించారు.అయితే ఆతరువాత కాలంలో అవి కనిపించకుండా పోయాయి. తాజాగా సాగర్ జలాల్లో గతంలో కంటే ఎక్కువ సంఖ్యలోనే నీటి కుక్కలు జీవనం సాగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వీటి సంపతి పెరుగుతున్నట్లు స్పష్టమౌతుంది .అంతరించి పోతున్న అరుదైన జాతికావటంతో వీటిని సంరక్షించాలని పర్యాటకులు జంతుప్రేమికులు కోరుతున్నారు.

బాలు, ఏఎన్ఆర్ స్మృతిలో నేడు సినీ స్వరాభిషేకం



నవతెలంగాణ-మిర్యాలగూడ

గాయకులు బాలు, సినీ నటుడు ఏఎన్ఆర్ స్మృతిలో నేడు మిర్యాలగూడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన్‌లో సినీ స్వరాభిషేకం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఏలే సత్యనారాయణ, జే శ్రీనివాస చారి, ఎం సత్యనారాయణ చారి కందుకూరి సుదర్శన్, కే మురళీధర్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే బీఎల్ఆర్‌కు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెలలో అక్కినేని జయంతి ,బాలు వర్ధంతి పురస్కరించుకొని వారి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అక్కినేని నటించిన సినిమాలలో నుండి బాలు పాడిన పాటలను గాయని గాయకులు ఆలపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బీఎల్ఆర్ హాజరవుతారని, ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల నుంచి గాయని గాయకులు పాల్గొంటున్నారని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాల వరకు కార్యక్రమం కొనసాగుతుందని ,ఆసక్తి కలిగిన కళాకారులు కళాభిమానులు పాల్గొనవచ్చని తెలిపారు.

వెల్ఫేర్ బోర్డు రక్షణ కోసం పోరాడాలి



నవతెలంగాణ-చిట్యాల

భవన నిర్మాణ కార్మికులంతా వెల్ఫేర్ బోర్డు రక్షణ కోసం సంఘాలకు, జెండాలకతీతంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలో శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 23న హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ ఆఫీస్ వద్ద నిర్వహించే ధర్నాలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రుద్రవరం మహేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పాల నర్సింహా, మాజీ అధ్యక్షులు జిట్ట రవి, నోముల పురుషోత్తం, పావురాల మల్లేశం,ప్రయివేటు ఎలక్ట్రీషియన్ సంఘం నాయకులు గుడిసె లక్ష్మినారాయణ,కమ్మంపాటి నర్సింహా, గోపాల్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, యల్లేష్,మండల నాయకులు జిట్ట స్వామి,పాల నర్సింహా,దాసరి నర్సింహా, దేశపాక ఇస్తారి,దూదిగామ అంజయ్య, నాగిళ్ళ యాదయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే

నవతెలంగాణ-పెద్దవూర

కృషి, పట్టుదల, కార్యదీక్షత, తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల సహకారం ఉంటే ఏదైనా సాధించ వచ్చు అనేందుకు ఒక ఉదాహరణ ఈ చిన్నారి.నల్గొండ జిల్లా పెద్దవూర మండలం నాయిన వానికుంట గ్రామానికి చెందిన నడ్డి బాలరాజు, అంజలి కుమారుడు జతీన్ యాదవ్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాశిలో అక్టోబర్ 6 నుంచి 10వ తేది వరకు నిర్వహించే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 14న నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏకశీల పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి సీబీఎస్ఈ క్లస్టర్ 7 అథ్లెటిక్ 5కిలోమీటర్లు పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించాడు. ఆ పోటల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జతిన్ యాదవ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల తల్లిదండ్రులు నడ్డి బాలరాజు యాదవ్-అంజలి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

చేనేత పితామహులు, స్వాతంత్ర్య సమర యోధులు, తెలంగాణ తొలి, మలి ఉద్యమకారులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేశారని ఎమ్మెల్యే శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి సందర్భంగా పట్టణకేంద్రంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం లక్ష్మణ్ బాపూజీ తన జీవితం అంకితం చేశారని, పోరాటంలో ఉన్నా, చట్టసభల్లో ఉన్నా అనుక్షనం ప్రజా సంక్షేమం కోసం పరితపించిన మహానేత అన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తెలంగాణ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. పేద ప్రజలకు అనేక సేవలందించి, బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ జీవితాశయాన్ని ప్రతిఒక్కరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ భవాండ్ల పాండు, చిలుకూరి బాలు, రాంబాబు ,నాయకులు పాల్గొన్నారు.

చండూరు : పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పన్నెండవ వర్ధంతి సందర్భంగా స్థానిక చౌరస్తాలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడని ,తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య, గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న , గౌరవ సలహాదారు కోడిగిరి బాబు, ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం , ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్ , కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, కోడి వెంకన్న ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాస్,పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ ,సహాయ కార్యదర్శి చెరుపల్లి అంజయ్య, ప్రచార కార్యదర్శి చిట్టి ప్రోలు వెంకటేశం, కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు , కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలువెంకటేశం పాల్గొన్నారు.

చిట్యాల : మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సిలివేరు పరమేష్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన బాపూజీ, తొలి మలిదశ తెలంగాణ ఉద్యమ సారధి తెలంగాణ జాతిపిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఐలపురం నరేష్, కార్యదర్శి మద్ది మధు, ఉపాధ్యక్షులు చింతపల్లి ప్రవీణ్, కోశాధికారి గూడ అఖిల్, సభ్యులు గుండ్లపల్లి వెంకన్న బొడ్డుపల్లి శ్రీను, ఏరుకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లాక్‌టవర్ : తెలంగాణ కోసం అహర్నిశలు తపించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో హైదరాబాదు రోడ్డు ,పాల కేంద్రం వద్ద ఉన్న బాబూజీ విగ్రహం కు పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. సందర్భంగా నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చీర పంకజ్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ స్వాతంత్రోద్యమ పోరాటంలో, నిజాం వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన తొలిదశ మలిదశ పోరాటాలలో పాల్గొన్న గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సిలుపోలు వెంకటపతి ,బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ,జల్లా బిక్షం మిర్యాల సోమయ్య, చిలువేరు చంద్రయ్య ,మేకల యాదన్న యాదవ్, గజ్జి అజయ్ యాదవ్, గంజి బిక్షమయ్య, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లె బోయిన సతీష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సదాశివ, వీరమల్ల భాస్కర్, వీరమల్ల నాగరాజు గౌడ్, వల్ల కీర్తి శ్రీనివాస్, మూడ సైదులు ,కస్తూరి రవీందర్ పాల్గొన్నారు.



మర్రిగూడ

మర్రిగూడ :మండలంలోని శివన్నగూడ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు,మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 21వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో గడ్డం రమేష్ నేత,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,మాకం చంద్రశేఖర్ నేత,రమేష్ చారి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ బాపూజీ పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా నార్కట్ పల్లి లోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం నార్కట్ పల్లి పట్టణ పద్మశాలి అధ్యక్షులు గర్దాసు వెంకటేశ్వర్లు నేత ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సూ భానుద్దీన్. దుస్సా రంగయ్య నేత. సంగిశెట్టి వేణు మిరియాల నగేష్ . విరిగిపండ్ల స్వామి . పానకాల శివ . తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

విద్యుద్ఘాతంతో రైతు మృతిచెందిన సం ఘటన శనివారం మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతులు మంచాల సైదులు (62)తన వ్యవసాయ బావి వద్ద పొలానికి నీళ్లు పెట్టేందుకు విద్యుత్ మోటారు వేసేందుకు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద లైన్ ఆన్ చేస్తుండగా వైరు తెగిమీదపడింది. దీంతో ఆయన విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమీపంలో ఉన్న మహిళా రైతు స్థానికుల సమాచారం ఇవ్వడంతో హాస్పటల్ తీసుకు ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడు సైదులుకు భార్య ఇద్దరు కూతుర్లు ,ఒక కుమారుడు ఉన్నారు.

25న మండల విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈ నెల 25న జరిగే తిరుమలగిరిలో బస్ డిపో సాధన కోసం జరిగే విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని తిరుమలగిరి బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య పిలుపునిచ్చారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో బస్ డిపో సాధన కమిటీ కన్వినింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి చలో తిరుమలగిరి ఇంటికో మనిషి, ఊరుకో బండి అనే పట్టుదలతో ఉదయం 10 గంటలకు తిరుమలగిరి బస్టాండు లో జరిగే మండల విస్తృత సమావేశానికి హాజరు కావాలని కోరారు. అనంతరం బస్ డిపో సాధన కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే పాషా, వేల్పుల లింగయ్య, హనుమంతు, చిరకాల రమేష్, యాదగిరి ,లింగయ్య, యాకయ్య, నలుగురి రమేష్ ,కందుకూరి కొండయ్య మీనా రెడ్డి , భాస్కర్ రెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజలను వణికిస్తున్న విషజ్వరాలు

ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రయివేట్ ఆస్పత్రులు

అందినకాడికి దోచుకుంటున్న వైనం


- **చోద్యం చూస్తున్న ప్రభుత్వం**

నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రతి పేదవాడికి కార్పొరేటర్ స్థాయి వైద్యం అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అది ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదు. ప్రభుత్వాస్పత్రులను అన్ని రకాల హంగులతో, అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామంటూ రూ.లక్షల నిధులు కేటాయించామంటూ డంకా బజాయించి చెబుతున్న ప్రభుత్వం... కోదాడ పట్టణంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను చూస్తే ముక్కున వేలు వేసుకోవాల్సిన పరిస్థితి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు విపరీతంగా పెరుగుతూ ఉండడంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అల్లాడుతున్నారు. దీంతో ప్రభుత్వాస్పత్రులకు పోయిన పట్టించుకునేనాథుడే లేకపోవడంతో ప్రయివేట్ ఆస్పత్రులవైపు వెళ్లాల్సిన పరిస్థితి.దీంతో ఇదే అదునగా ప్రయివేట్ ఆస్పత్రులు అందినకాడికి దోచుకుంటున్నాయి. అప్పులు తీసుకువచ్చి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళుతున్నారు. కానీ ప్రైవేట్ ఆస్పత్రులపై ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఓపి నుంచి మొదలుపెట్టి, రక్త పరీక్షలు, మందుల వరకు తమకు అందిన కాడికి దోచుకుంటున్నారు. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజల జేబులు గుల్ల అవుతున్నాయి.

రోగులతో కిక్కిరిస్తున్న ఆస్పత్రులు

ఎక్కడ చూసినా విషజ్వరం మాటే ... కీళ్ల నొప్పులతో మొదలై తర్వాత తీవ్ర జ్వరంగా మారుతుంది. కరోనా వ్యాప్తి చెందినట్లు గ్రామ గ్రామాన జ్వరం విజృంభిస్తుంది. దీంతో ప్రయివేట్ ఆస్పత్రులకు రోగులు లైన్ కడుతున్నారు.ప్రయివేట్ ఆస్పత్రిలో రోగులకుబెడ్లు లేకపోవడంతో కిందనే పడుకొని ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. కనీసం కొన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో సెలైన్ పెట్టేందుకు కూడా అవకాశం లేకపోవడంతో వారి వెంట వచ్చిన వారు సెలైన్ పట్టుకొని అయిపోయేంతవరకు వేచి చూడాల్సిన పరిస్థితి.



జ్వరం వస్తే పరీక్షలకే వేల రూపాయలు...

కోదాడలో ప్రయివేట్ఆస్పత్రుల్లో దందా అంతా ఇంతా కాదు. ఒక డెంగ్యూ పరీక్షకు రూ.900 నుంచి రూ.1000 , చికున్‌గున్యా రక్త పరీక్షకు రూ.1000, సీపీపీ, సీఆర్పీకి 500 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఇంకా అదనంగా కొన్ని రకాల రక్త పరీక్షల్లో అవసరం లేకున్నా చేస్తున్నారు. సదరు రోగులకు వీటిపై అవగాహన లేకపోవడంతో వైద్యులు ఏం చెప్పినా తల ఆడించాల్సి వస్తుంది .

ఆస్పత్రి వద్ద కనిపించని పార్కింగ్...

ఆస్పత్రి వద్ద కనీస పార్కింగ్ వసతులు కనిపించడం లేదు. అధికారులు సైతం ఆస్పత్రుల భవన నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చేటప్పుడు పార్కింగ్ ఉందా లేదా అనేది చూడకుండా కాసులకు కక్కుర్తి తో పడి నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో బాధితులను ఆసుపత్రులకు తీసుకువస్తే కనీసం పార్కింగ్ లేకపోవడంతో రోడ్డుపైన వాహనాలను నిలపాల్సి వస్తుంది. దీంతో ట్రాఫిక్ ఒక సైతం తీవ్ర అంతరాయం కలుగుతుంది. కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు వద్ద గల ప్రైవేట్ ఆసుపత్రులు వద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు తీవ్రమైన ట్రాఫిక్ ఉంటుంది. ఆస్పత్రుల ఆవరణలో వాహనాలు నిలిపేందుకు సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో రహదారి పైన వాహనాలను నిలుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది.

ప్లేట్‌లెట్స్ దందా

ఈ సీజన్ వచ్చిందంటే చాలు ప్లేట్లెట్స్ తగ్గాయి. ప్లేట్లెట్స్ తగ్గితే ప్రమాదం అంటూ ప్రజల భయాన్ని ఆసరాగా చేసుకొని పేద ప్రజలను జలగల్లా పట్టిపీడిస్తున్నారు. దీంతో భయానికి గురవుతున్న ప్రజలు రెండు మూడు రోజులు ఆసుపత్రిలోనే ఉండి ట్రీట్మెంట్ తీసుకోవాల్సి వస్తుంది. కోదాడలో అనుమతి లేని ల్యాబ్లు సైతం ఈ ప్లేట్లెట్స్ పరీక్ష ఫలితాలు ఇవ్వడంతో ఏది నిజమైనది ఏది అబద్ధమనేది ప్రజలకు అర్థం కాని పరిస్థితి. కొన్ని రక్త పరీక్షాకేంద్రాల్లో అనుభవం అర్హత లేని అసిస్టెంట్లు పెట్టి ప్లేట్లెట్ పరీక్షలు చేస్తున్నారు. దీంతో కొన్నిచోట్ల ఒకరకంగా వస్తే మరొక చోట వేరే రకంగా రిజల్ట్ రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు...

ఆస్పత్రిలో అడ్డగోలుగా దోచుకుంటున్నారు...

కోదాడలోని ప్రయివేట్ఆస్పత్రిలో టెస్టులకు అడ్డగోలుగా దోచుకుంటున్నారు. అవసరం లేని టెస్టులు కూడా చేసి అందని కాడికి దోచుకుంటున్నారు. అదేవిధంగా జబ్బుకు సంబంధించిన మందులు తోపాటు అదనంగా మందులు రాసి డబ్బులు దండుకుంటున్నారు. జిల్లా అధికారులు స్పందించి ప్రైవేట్ ఆస్పత్రుల ఆగడాలను కట్టడి చేయాలి.

విషయం మాదృష్టికి రాలేదు



సూర్యాపేట జిల్లా డీఎంహెచ్ఓ కోటాచలం

ప్రయివేట్ ఆస్పత్రిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న విషయం మా దృష్టికి రాలేదు.వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అనుమతి లేని ల్యాబ్‌లు నిర్వహిస్తే వాటిని సీజ్ చేస్తాం. ఇప్పటికే కోదాడలో పలు ఆస్పత్రులయాజమాన్యాలపై కేసులు నమోదు చేశాం.అలాంటివి మా దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటాం.

ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా బాట పట్టాలి



నవతెలంగాణ-చిలుకూరు

నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా బాట పట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు అన్నారు. శనివారం చిలుకూరు మండల ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలను ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతుల కుటుంబాలను ఆదుకొని ప్రతి రైతుకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం అందించాలన్నారు. ఇసుకమేట వేసి పొలాల్లో ప్రభుత్వం స్వంత ఖర్చులతో తీసివేయాలని డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమ వుతున్నారన్నారు. సమస్యల వైపు పాలక పార్టీల వారు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు.ఎర్రజెండా పార్టీ మాత్రమే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా పిల్లి వీరమల్లును ఎన్నుకున్నారన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాగాటి రాములు,జిల్లా కమిటీ సభ్యులు జే.నర్సింహారావు, బేతవోల్ మాజీ ఎంపీటీసీబత్తినిఅలివేలువెంకటయ్య, వై.లింగయ్య, గద్దపాటికిరణ్,గట్టు లింగయ్య, ఆమెరబోయిన కృష్ణ,ముత్తయ్య పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలుచేయాలి

- **సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**



నవతెలంగాణ-మోతే

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు శనివారం మండల కేంద్రంలో పాటు రాఘవపురం బిక్కీ తండా రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామాల మహాసభల్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఆరు గ్యారంటీ స్కీములను అమలుపరచటంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇల్లు నిర్మిస్తామన్నారు ఇంటి స్థలానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని మాయ మాటలు చెప్పారు తప్ప ఇండ్లు నిర్మించడంలో విఫలమయ్యారన్నారు .ప్రభుత్వ భూముల లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు వెంటనే పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.వితంతువులకు వికలాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, గ్రామ కార్యదర్శుల ఎన్నిక మండల కేంద్రం గ్రామ కార్యదర్శిగా దోసపాటి శ్రీనివాస్ ,రాఘవపురం గ్రామ కార్యదర్శిగా బూడిద లింగయ్య ,రాఘవ పురం ఎక్స్ రోడ్డు గ్రామ కార్యదర్శిగా బత్తిని వెంకన్న ,బిఖ్యతండ గ్రామ కార్యదర్శిగా బానోతు వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ములుగురు గోపాల్ రెడ్డి ,మండల కమిటీ సభ్యులు జిఎస్ కిన్నెర పోతయ్య, సోమ గాని మల్లయ్య ,నాగం మల్లయ్య ,చర్లపల్లి మల్లయ్య ,కాంపాటి శ్రీను, ములుకూరి మణెమ్మ ,జంపాల స్వరాజ్యం ,ఎర్రబోయిన మల్సూరు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



నవతెలంగాణ-తిరుమలగిరి

దేశం కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తన జీవితాన్ని ధార పోసిన ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక చేనేత సహకార సంఘం, మండల పద్మశాలి సంఘం, పూలే అధ్యయన వేదిక, బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. చేనేత సంఘం జిల్లా నాయకులు,బి సి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం స్వాగతోపన్యాసం చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పూలే అధ్యయన వేదిక రాష్ట్ర నాయకులు కొట్టగట్టు మల్లయ్య మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ తన జీవితమంతా ప్రజా ఉద్యమాలు,దేశ శ్రేయస్సుకోసం పాటుపడిన వ్యక్తి అతనిని అందరూ ఆదర్శంగా తీసుకుని ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకు పోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఒబీసీసంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, జై భారత్ రాష్ట్ర నాయకులు దుస్స రామ్మూర్తి,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మద్దూరి రాములు, చింతకింది సోమ నారాయణ,మద్దూరి రాములు మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వంగరి సోమకృష్ణ, వెంగలి మధు, ఏనగందుల రవి, మద్దూరి శేఖర్, వంగరి ఉపేందర్, వంగరి సూర్యనారాయణ, వంగరి లక్ష్మీనారాయణ, వంగరి సోమయ్య, యెల్లె మల్లయ్య, దుస్స వేణుగోపాల్,వంగరి రమేష్, గుండు కిరణ్, సుంకి వీరస్వామి, వంగరి పెద్ద సోమయ్య, మద్దూరి వెంకటయ్య, కొక్కుల సోమ నరసయ్య, బేతు ప్రవీణ్, మంచే అంబదాస్, కస్తూరి కృష్ణ, వెంగలి పాండయ్య, వంగరి కోటయ్య, వంగరి శ్రీను, వీరబత్తిని మల్లయ్య, కోట రాములు, మద్దూరి శంకరయ్య, మద్దూరి కృష్ణమూర్తి, అక్కల ఉప్పలయ్య, మూడ నాగరాజు, వంగరి కిషన్, కోట సిద్ధిరాములు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



మండల పరిధిలోని ఏనుబాముల ఉన్నత పాఠశాలలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు టీపీయూఎస్ జిల్లా శాఖ ,యూత్ ఫర్ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాతులోతు ధారాసింగ్, ఏపిపిసి చైర్మన్ కుమ్మరికుంట్ల అరుణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. .ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ పరీక్ష రాసే ఎనిమిదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి రాబోయే నాలుగు విద్యాసంవత్సరాలకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయల చొప్పున మొత్తంగా నలభై ఎనిమిది వేల రూపాయలు ప్రభుత్వం నుంచి ఉపకార వేతనం పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ళ దేవరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటాచారి, నాగార్జున, ఉమ ఉపాధ్యాయులు భరణి కుమార్, శ్రీనివాస్, ఝాన్సీ, మహాలక్ష్మి, వెంకన్న, రాజ్యలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లు ఆగమాయే... ప్రయాణం ఎలా ?



నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల కురిసిన అకాల భారీ వర్షానికి మండల పరిధిలోని అనేక గ్రామాల్లో అంతర్గత రోడ్లు కోతకు గురై కొట్టుకుపోయాయి. గ్రామ ప్రజల రాకపోకలకు అనేక అవాంతరాలు ఎదురవుతున్నాయి .వర్షం పోయి సుమారు 20 రోజులవుతున్నా సంబంధిత అధికారులు స్పందించకుండా ఉండడం శోచనీయం. మండల పరిధిలోని మాచనపల్లి గ్రామం నుండి పెద్దనేముల గ్రామానికి గత దశాబ్దం క్రితం రోడ్డు నిర్మాణం కోసం కంకర పరిచి రోడ్డున సిద్ధం చేశారు. అప్పటి ప్రజాప్రతినిధులు ,అధికారుల నిర్లక్ష్యంతో డాంబర్ వేయలేకపోయారు .ఇటీవల కురిసిన భారీ వర్షానికి రోడ్డు పూర్తిగా కొట్టుకొని పోయి వాగుకు అడ్డంగా ఉన్న రోడ్డు కు వేసిన మోరీలు సైతం పూర్తిగా కొట్టుకుపోవడంతో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నార. పొలాల దగ్గరికి వెళ్లే పశువులు, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. వర్షాకాలపు సీజన్లో పంటలకు వేసే ఫెర్టిలైజర్స్ ఇతర సామగ్రిని తరలించడంలో ఇబ్బందులుపడుతున్నారు. సుమారు పది కిలోమీటర్ల దూరం నుండి బిక్కు మల్ల పెద్దనేమిల నుండి చుట్టూ తిరిగి రావలసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారుల స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలి

బోల్క గంగయ్య రైతు

నియోజకవర్గ శాసనసభ సభ్యులు మండల సంబంధిత అధికారుల స్పందించి ప్రయాణికుల తో పాటు, వ్యవసాయం బావుల వద్దకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు పడుతున్న ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి. బ్రిడ్జి లేదా మోరిని కట్టి రాకపోకలకు అనుకూలంగా ఉండే విధంగా పునర్నిర్మాణం చేపట్టాలి.

యువత స్వశక్తితో ఎదగాలి



నవతెలంగాణ-సూర్యాపేట

అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు యువత స్వశక్తితో ఎదగాలని అస్రార్ కబుస అరేబియన్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ముఫ్తి అస్రార్ నోమని అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక జాతీయ రహదారి పై గల మాంగళ్య షాపింగ్ మాల్ వద్ద ఉన్న అస్రార్ కబుస అరేబియన్ అండ్ రెస్టారెంట్ లో ఏర్పాటు చేసిన మండి ఈటింగ్ పోటీ ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాలే కావాలని చూస్తూ ఉండకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారరంగంలో యువత రాణించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో స్వచ్ఛమైన ఆహార పదార్థాలను వినియోగిస్తూ ఈ మండి లో వివిధ రకాల వంటకాలను ప్రజలకు అందుబాటులో పెట్టడం జరిగిందన్నారు. ఈ పోటీలో 500 రూపాయలను చెల్లించి తక్కువ సమయంలో బిర్యాని తిన్నట్లయితే 5000 రూపాయల నగదు గెలుచుకునేలా మండి ఈటింగ్ పోటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మరెక్కడా లేనివిధంగా వినూత్న కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు.ఈ పోటీలో పదిమంది పోటీ పడగా కోదాడ పట్టణానికి చెందిన గాదరి మధు విజేతగా నిలిచారు.ఈ సందర్భంగా మధును సన్మానించి 5000 రూపాయల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అబ్దుల్ సమీ, అక్బర్, ఫక్రుద్దీన్, సాజిత్ ఖాన్,ఫయాజ్, సహిల్, ఫసి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి



నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పెల్లి ముత్యాలు వయసు (75) అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందారు. ఆయన మృతికి నివాళులర్పిస్తూ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు ఆయన భౌతిక ఖాయంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేష్, మండల కార్యదర్శి సిరికొండ శీను, నాయకులు బుడిగ ధనుంజయ, మచ్చ సోమయ్య, పల్లె సామేలు, సిరికొండ శ్రీనివాసు, సిరికొండ సత్యం, మాజీ ఎంపీటీసీ గురువయ్య, బండి సైదులు, పిల్లి మల్సూర్, ఉప్పెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా సంజీవ కుమార్ నియామకం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలం అనంతారం మోడల్ స్కూల్‌కు నూతన ప్రిన్సిపల్‌గా డాక్టర్ పెద్దకోల సంజీవ్ కుమార్‌ను నియమిస్తూ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ హైదరాబాద్ వారు ఉత్తర్వులు జారీ చేశారు. మోడల్ స్కూల్ అనంతారం ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సంజీవ్‌కుమార్‌ను నియమించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తనను ప్రిన్సిపాల్‌గా నియమించినందుకు అడిషనల్ డైరెక్టర్ కి ఉపాధ్యాయులకు సంజీవ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

పిడుగుపాటుకు రెండు గేదెలు మృతి

నవతెలంగాణ-చిలుకూరు

అకాలవర్షానికి ఒక్కసారిగా పిడుగు పడడం వలన రెండు గేదెలు మృతి చెందిన సంఘటన శనివారం మండలకేంద్రంలో చోటు చేసుకున్నది. బాధితుడు కొండా ఎల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం..శనివారం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు ఉరుముల మెరుపులతో కురిసిన వర్షానికి తనకు ఉన్న రెండు గేదలు ఇంటిముందు చెట్టుకు కట్టేయడంతో పిడుగు పడి మృతి చెందాయి.బాధితుడికి పెద్దగా ఆస్తులు లేకపోవడంతో గేదెలపైనే జీవనాధారం కొనసాగిస్తున్నాడు.తనకున్న రెండు గేదెలు ఒకేసారి చనిపోవడంతో కన్నీరుపెట్టుకున్నాడు.తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడుకోరుతున్నాడు.

మున్సిపల్ కార్యాలయంలో ఆశా వర్కర్ దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల



మున్సిపాలిటీలో శనివారం ఆశా వర్కర్స్ డే సందర్భంగా పనిచేస్తున్న ఆశాలకు మున్సిపల్ చైర్మెన్ ప్రకాశ్ వైస్ చైర్మెన్ సరిత సైదిరెడ్డి, కమిషనర్ అశోక్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ హాస్పటల్‌లో అత్యధిక ప్రసవాలు చేపించిన ఆశా వర్కర్లు మంజుల ,సీత లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల వైద్యాధికారి నాగిని, సిహెచ్ ఓ శ్రీనివాస్ సూపర్వైజర్ ,వెంకటేశ్వర్లు,వైద్య సిబ్బంది, జీఎంలు నర్సయ్య ,పుష్ప ,సునీత ,రేణుక ఆశాలు వారిని అభినందించారు.

ఇంటిపై పిడుగు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుసింది. పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన లూనావత్ విజయ్‌సింగ్ ఇంటిపై పిడుగు పడింది. ఆ ఇంట్లో 8 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు. కానీ 11ఫ్యాన్లు,3 టీవీలు కాలిపోయాయని బాధితులు తెలిపారు. ఒక్కసారిగా కురిసిన వర్షం వల్ల రోడ్లు జలమయమయ్యాయి.

108 వాహనంలో ప్రసవం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రానికి చెందిన వుండేటి ఇందు 108 వాహనంలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది.108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున 4 గంటల సమయంలో పురిటినొప్పులు వస్తున్నాయని వస్తున్నాయని 108కి ఫోన్ చేశారు. వెంటనే వెళ్లి అక్కడ నుండి గర్భిణిని హుజుర్‌నగర్ ఏరియాస్పత్రికితీసుకొస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ రావడంతో డెలివరీ అయ్యింది. ఏరియాస్పత్రికి వచ్చిన తర్వాత డాక్టర్ పరీక్షించి తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని నిర్ధారించారు.

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- **సూపర్‌వైజర్ ఉపేంద్ర**

నవతెలంగాణ-సూర్యాపేట

గర్భిణులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ ఉపేంద్ర అన్నారు. శనివారం స్థానిక 28వ వార్డులోని సరస్వతి స్కూల్ ప్రాంతంలో గల అంగన్వాడీ సెంటర్లో గర్భిణులు, బాలింతలకు నిర్వహించిన ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా గర్భిణులు ,బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంధ్యారాణి, అంగన్వాడీ ఆయా ఎస్ కె అస్మ గర్భిణీలు, బాలింతలు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు విషయ సామర్థ్యాలను పెంచాలి

- **మండల నోడల్ అధికారి డి.శివయ్య**

నవతెలంగాణ-నూతనకల్

విద్యార్థులకు సబ్జెక్టు వారీగా పరిజ్ఞానాన్ని, విషయ సామర్థ్యాన్ని ప్రాథమిక దశ నుండి పెంపొందింపజేయాలని నోడల్ అధికారి డి.శివయ్య ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్‌లో జరగబోయే జాతీయ సాధన సర్వే లో ఉన్నత ప్రతిభ కనపరిచేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని,విద్యార్థుల హాజరు పెంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులను సూచించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు ..ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసిన యోగానంద చార్యులు

నవతెలంగాణ-అర్వపల్లి

భువనగిరి పార్లమెంట్ ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని జూబ్లీహిల్స్ లోని వారి స్వగృహంలో శనివారం కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులను, పలు గ్రామాలలింకు రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని ఎంపీని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షులు లిమొరపాక సత్యంలి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

బీర్ల ఐలయ్యను కలిసిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ

నవతెలంగాణ-రాజపేట

ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్యను రాజపేట మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ శనివారం యాదగిరిగుట్టలో తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. 2014 నుండి 2024 వరకు ఎస్సీ కులాలను ఎవరు ఎంతమంది ఉన్నారు...ఆ డేటా ఆధారంగా రాజ్యాంగబద్ధంగా వాళ్లకు రావాల్సిన వాటాను కచ్చితంగా పంపిణీ చేయాలని,మున్ముందు కావాల్సిన మాల ఉపకులాలకు తక్కువ వచ్చిన రాజ్యాంగపలాలు దక్కనిచో విచ్చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కమిటీ సభ్యులు, మాల మన రాష్ట్ర కార్యదర్శి అన్యకిష్టయ్య, సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు మన్నె శీను, బాబు, కనకరాజు , రాగం నర్సింహులు, మీసాల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు అంజలి పాల్గొన్నారు.

మహాలక్ష్మి గ్యారంటీ గ్యాస్ సబ్సిడీ కార్డు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డ్ బహదూర్ పేటలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్ది రాజు, బహదూర్ పేట డీలర్ జంపాల మంజుల ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి గ్యారంటీ గ్యాస్ సబ్సిడీ కార్డులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బహదూర్ పేట గ్రామస్తులు పాల్గొన్నారు.

కాచారానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మండలంలోని కాచారానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు ఎడ్ల రామ్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఇప్ప రాజయ్యలు శనివారం యాదగిరిగుట్ట బస్ డిపో మేనేజర్‌కు వినతిపత్రంఅందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపుగా కాచారంకు బస్ సౌకర్యం లేక పదేండ్లవుతున్నదన్నారు.రోడ్డు సౌకర్యం ఉన్నా మా ఊరికి బస్సురావడం లేదన్నారు. యాదగిరిగుట్ట నుండి సిద్దిపేట వెళ్లే బస్సు వంగపల్లి పోతుందన్నారు. అదే బస్సును కాచారం మీదుగా వయా ధర్మారెడ్డిగూడెం, ఆలేరుకు వెళ్ళేవిధంగా ఉదయం, సాయంత్రం వచ్చేట్టు ఏర్పాటు చేయాలని కోరారు.

యాదాద్రి సన్నిధిలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని శనివారం దర్శించు కున్నారు. ఈఓ భాస్కరరావు ఆధ్వర్యంలో దర్శన ఏర్పాటు చేసి దర్శనానంతరం వేదమంత్రలతో ఆశీర్వచనాన్ని అర్చకులు నిర్వహించారు .దర్శనానంతరం స్వామివారి ఫొటో ప్రసాదాన్ని ఈవో కమిషనర్‌కు అందజేశారు.



ఎన్నికల వాగ్దానాన్ని విస్మరిస్తే ప్రజా వ్యతిరేకత తప్పదు

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-రాజపేట

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరిస్తే ప్రజా వ్యతిరేకత తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. శనివారం నాడు రాజాపేటలో సీపీఐ(ఎం) 8వ మండల మహాసభ పబ్బోజు రాధమ్మ అధ్యక్షతన నిర్వహించారు.అమరరజీవి, సీపీఐ(ఎం) జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలులో జాప్యం తగదన్నారు. ప్రతి మహిళకు 2500 రూపాయలు, పెన్షన్ 4000 పెంపు కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలనికోరారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ



రైతులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజపేట మండలానికి రావాల్సిన తపాస్పల్లి రిజర్వాయర్ నీరు గత ప్రభుత్వం రాకుండా చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తాపస్ పల్లి రిజర్వాయర్ ద్వారా ఆలేరు ప్రాంతానికి నీరు అందిస్తామని హామీ ఇచ్చారని కానీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా నీరందించకపోవడం శోచనీయమన్నారు.గంధమల్ల రిజర్వాయర్ పనులకు నిధులు మంజూరు చేసి సత్వరమే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఉద్యమాలు విస్తృతపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి నాయకులు, నవతెలంగాణ విలేకరి మహిపాల్, కటికల రామచంద్రం, ఉట్కూరు మాధవి, కత్తుల నర్సిరెడ్డి, రేపాక రమాదేవి, మీసాల నర్సింహ,బిర్రు కౌసల్య, దొంతి పుష్ప,పబ్బోజు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలపై సమీక్షలేనా.. నిధులు ఇవ్వరా?

• రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ రామన్నపేట

ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాలవలపై ప్రజా ప్రతినిధుల, అధికారుల సమీక్షలు సరే నిధులు ఎప్పుడిస్తారని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని సిరిపురం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల పూర్తికి వెంటనే నిధులు విడుదల చేయాలని, పనులు ప్రారంభించి, సాగునీరందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మూసీ ఆధారిత చిన్న నీటివనరుల్లో ముఖ్యమైన కాల్వలు ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వలు



ప్రారంభించి 21 ఏండ్లైందని, ఇప్పటికి పూర్తి కాక అసంపూర్తిగా మిగిలిపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు మారుతున్న కాల్వల దశ మారడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2016లో మూడు కాలువలకు అప్పటి ముఖ్యమంత్రి 285 కోట్ల రూపాయలు ప్రకటించినా డబ్బులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేయడంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ, పాలకుల చిత్తశుద్ధి కొరవడిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బాలుగురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మిర్యాల భాస్కర్, అంబటి సురేందర్ రెడ్డి, సబ్ శాఖ కార్యదర్శులు రాపోలు ప్రభాకర్, మోటే స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మండలస్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ-బీబీనగర్

ఈనెల 25, 26వ తేదీలలో మండలంలోని బట్టుగూడ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి పాఠశాల క్రీడాపోటీలు నిర్వహించబడునని మండల విద్యాధికారి నాగవర్ధన్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలకు 14, 17 సంవత్సరాల బాలబాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని క్రీడాకారులు 14 సంవత్సరాల విభాగంలో 01-01- 2011 సంవత్సరం తర్వాత జన్మించిన వారై ఉండాలి, అలాగే 17 సంవత్సరాలు విభాగం లో 01-01- 2008 సంవత్సరం తర్వాత జన్మించిన వారై ఉండాలి అని తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రంతో క్రీడాకారులు ఉదయం 10 గంటలకు తప్పనిసరి హాజరు కాగలరని కోరారు.ఇతర వివరాల కొరకు ఫిజికల్ డైరెక్టర్ కొండమడుగు, (90108 699094), గుడూరు,(8688657058), బట్టుగూడ(9603442818) వారిని సంప్రదించాలని తెలిపారు. ఈ క్రీడల్లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు అక్టోబర్ లో జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.

ప్రభుత్వ భూమి కబ్జాను అడ్డుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నందనం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 258లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని, కబ్జాన్ అడ్డుకోవాలని కోరుతూ శనివారం భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ నందనం రెవెన్యూ నాగిరెడ్డిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 258లో 15 ఎకరాల 38 గుంటల ప్రభుత్వ భూమి ఉందన్నారు.ఆ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి, హద్దురాళ్ళు నాటి అన్నీక్రాంతం చేస్తున్నారని ఆరోపిస్తూ, వెంటనే కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జమాల్, షాహిద్, సయ్యద్, హైదర్, జమాల్, షేర్‌ఖాన్, అక్బర్, మదర్, ఒక శ్రీనివాస్ బొక్క శ్రీనివాస్, కాసాని నర్సింహ, దస్తగిరి, వాకిటి సురేష్‌రెడ్డి, షరీఫ్, షఫీ , హుస్సేన్, ఇమామ్ పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో, మార్కెట్ కమిటీ చైర్మెన్,వైస్‌చైర్మెన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారమహోత్సవం కార్యక్రమం 11 గంటలకు నిర్వహించనున్నారు.ఆలేర్ పట్టణంలో మెయిన్‌రోడ్డు మీదుగా ఏఎస్ఆర్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు.ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ సహకార,చేనేత శాఖ,జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి,పట్ట భద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరుకానున్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్య, కల్యాణ లక్ష్మి, నేతన్నలకు చేయూత పథకం చెక్కులను, గ్యాస్ సబ్సిడీ పథకం పత్రాలను, ఆలేరు మండల కేంద్రంలో శనివారం వైఎస్ఎన్, మైనార్టీ షాదీఖానా ఫంక్షన్‌హాల్‌లో లబ్దిదారులకు అందజేశారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పూలమాలలేసి నివాళులర్పించారు.కల్యాణలక్ష్మీ షాదీముబారక్, చేనేత, జౌలి శాఖ నేతన్నలకు చేయూత థ్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా లబ్దిదారులకు చెక్కులను, గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధి కారులు,లబ్ది దారులు పాల్గొన్నారు.



వరి, పత్తి రైతులకు సస్యరక్షణపై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం, రాజపేట, ఆలేరు, యాదగిరిగుట్ట మండలాలలోని వరి పొలాలను వరి పరిశోధనా కేంద్రం, రాజేంద్రనగర్, భారతీయ వరి పరిశోధనా కేంద్రం, రాజేంద్రనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సందర్శించారు. ముఖ్యంగా వరిలో ఈ సమయంలో వస్తున్న చీడపీడల యాజమాన్యాన్ని రైతులకు వివరించారు.



వరిలో సుడి దోమ, ఆకు నల్లి, ఆకు ముడత పురుగు ఉధృతిని గమనించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , కీటక శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ రామ్ గోపాల్ వర్మ, డాక్టర్ సి హెచ్ పద్మావతి, ఐఐఆర్ రాజేంద్రనగర్ సీనియర్ శాస్త్రవేత్త డా.కిరణ్‌కుమార్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కె మమత రైతులకు తమ సూచనలను అందించారు. జిల్లాలో ఆకు నల్లి ఉధృతిని గమనించామని దీని నివారణకు స్పైరోమెసిఫెన్ 200 మి.లీ ఒక ఎకరానికి పిచికారి చేయాలి. సుడి దోమల నివారణకు, పైమెట్రోజైన్ 120 గ్రాములు ఒక ఎకరానికి లేదా డైనోటెఫ్యూరాన్ 80 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఆలస్యంగా వేసిన వరిలో ఆకు ముడత పురుగు, కాండం తొలిచే పురుగును గుర్తించి నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. ప్రత్తి పంటలో రసం పీల్చు పురుగులు, ఆకు , కాండం మాడు తెగులు నివారణకు ఫ్లోనికామైడ్ 0.3 గ్రా లీటరు నీటికి,అజాక్సిస్ట్రాబిన్ం డైఫెన్కోణజోల్ 1 మీలీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలనారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారులు, సీహెచ్.శివ, వెంకట్రాములు, ప్రణయ్, గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

సంక్షేమహాస్టల్‌లో డ్రయినేజీ పైపుకనెక్షన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీసీ వెల్ఫేర్ సంక్షేమ హాస్టల్‌డ్రయినేజీ పైప్‌లైన్ కనెక్షన్ వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారం ఎంజేపి,టీ, బీసీడబ్ల్యూఆర్, బీసీ వెల్ఫేర్ సంక్షేమ హాస్టల్‌ను సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ మాట్లాడుతూ పురుషుల గురుకుల హాస్టల్‌లో అనేకసమస్యలు ఉన్నాయని, ప్రత్యేకంగా హాస్టల్‌కు సంబంధించిన మరుగుదొడ్లడ్రయినేజీ పైపు నుండి వ్యర్థాలు బయటకు వెళ్ళే విధంగా లేకపోవడంతో 20 రోజులకొకసారి సెప్టిక్‌ట్యాంక్ ద్వారా వ్యర్థాలను బయటకు పంపిస్తామన్నారు.ఒక్కోసారి సెప్టిక్ ట్యాంకు రాకపోవడంతో డ్రైనేజీ నుండి దుర్వాసన వచ్చి విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నామన్నారు.అదేవిధంగా హాస్టల్ హెల్త్ సూపరింటెండెంట్ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, విద్యార్థులు, కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. విద్యార్థులకు జ్వరం,అనారోగ్యం వస్తే దూరంగా ఉంటూ కనీసం విద్యార్థులను ముట్టుకోకుండా వేరే విద్యార్థులతో వైద్యం చేపిస్తారని ప్రతి చిన్న విషయానికి హాస్పిటల్‌కు వెళ్లండని విద్యార్థులను బెదిరించి మాట్లాడుతుందన్నారు.హాస్టల్‌కు ప్రహరీ నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్, సభ్యులు చింతకింది మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

'అంకితభావంతో పనిచేస్తేనే వృత్తిలో రాణిస్తాం'

నవతెలంగాణ-రాజపేట

ఉద్యోగరీత్యా అంకితభావంతో పనిచేసినప్పుడే సమాజంలో రాణించగలుగుతామని తహసీల్దార్ దామోదర్ అన్నారు. శనివారం రాజాపేట లోని రైతు వేదిక భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిని అపర్ణ అధ్యక్షతన నిర్వహించిన వ్యవసాయ అధికారిణి కాయితి మాధవి సత్య నారాయణ బదిలీ అభినందన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల మండలమైన రాజపేటలో ఎలాంటి రవాణా సదుపాయం లేకున్నప్పటికీ అన్ని గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉండి క్షేత్ర పరిశీలన చేస్తూ అవసరమైన సలహాలు సూచనలకు రైతులకు అందిస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేస్తూ జిల్లాలోనే రాజపేట మండలానికి వ్యవసాయ పరంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి రాష్ట్ర స్థాయి అవార్డులను కూడా తెప్పించిన ఘనత మాధవికి దక్కిందన్నారు.ఈ సందర్భంగా పలువురు మాధవిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్‌రాంరెడ్డి, పీఏసీఎస్‌వైస్‌చైర్మెన్ కాకల్ల ఉపేందర్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మాజీ చైర్మెన్ బోళ్ల రాఘవరెడ్డి, జిల్లా ఉత్తమ రైతు ఠాగూర్ స్వరణ్‌పాల్‌సింగ్, ఆర్ఎస్ఎస్ రాజాపేట సభ్యులు దాచేపల్లి శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు, దాచేపల్లి రాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, ఎర్రగోకుల జస్వంత్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మాడోత్ రాణి, మాడుతు రాములునాయక్, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటే ప్రవీణ్ కుమార్, మొగిలి ఇస్తారి, ఉట్కూరు అశోక్‌గౌడ్, బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, రేగుసిద్దులు,మన్నె రాములు, బోనాల వెంకటేష్, జర్నలిస్టు అసోసియేషన్ మండలఅధ్యక్షులు ఉప్పల రమేష్, జర్నలిస్టులు, ఎక్కలదేవి వెంకటేశ్వర్లు, బిర్రు బాలకిషన్, చీర మహిపాల్, బాధిని నగేష్, బాలరాజు, వెంకటేశం, నాయకులు రాంరెడ్డి, బెడిద కృష్ణ, శీతాల వీరయ్య ఎరువులు విత్తనాల దుకాణాల యజమానులు, ఏఈవోలు నారాయణ, అంజయ్య, ప్రణీత, వినీత, కవిత పాల్గొన్నారు.



జూనియర్ కళాశాలలో స్వచ్ఛత సేవా కార్యక్రమం

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఆవరణలో స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ప్రతిజ్ఞ చేసి, అనంతరం ఆవరణలో వేపుగా మొలిచిన పిచ్చిమొక్కలను, వ్యర్థ ప్లాస్టిక్ సంచులను ఇతర వస్తువులను తొలగించి పరిశుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుంగ సంజీవ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వుప్పల నరసింహారావు, దొడ్డి అశోక్ కుమార్, అధ్యాపకులు పున్నారావు, వెంకట్ రెడ్డి, కిరణ్, శ్రీకాంత్, ఉపేందర్, ప్రసూనాదేవి, నిర్మల, రాజేశ్వరి, ఉమారాణి, కరుణ, నాగమణి, పరుశరాములు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ భువనగిరి పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని శనివారం స్థానిక విద్యానగర్ అభ్యాస వర్గ నిర్వహించారు.ఈ ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ ,స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు జూపల్లి దీపిక, గద్దె నితిన్, మణికంఠ, సామల సాయికుమార్, నీలకంఠ, ఉదయ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి



నవతెలంగాణ-బొమ్మలరామారం

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని సూపర్వైజర్ అన్వరున్నిసాబేగం అన్నారు.. మండలంలోని చీకటిమామిడి సెక్టర్ ఖాజీపేట గ్రామంలో శనివారం పోషన్ మాసం సందర్భంగా చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారించుట గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి,చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్ శశికళ, అంగన్వాడి టీచర్ స్వప్న, అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

పూర్ణగిరిలో అన్నదానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో గల స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని భువనగిరి వాసులు ద్యానబోయిన శిరీష ఎల్లయ్య ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని లక్ష్మీనరసింహస్వామి ఉపాసనకులు బత్తిని రాములు స్వామి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పవన్‌కుమార్‌శర్మ, వెంకటేష్, భక్తులు బత్తిని కుమార్‌గౌడ్, జంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, బత్తిని వెంకటేష్, తిరుమలేష్, శివ, మహేందర్, జిల్లా నలుమూలల నుంచి భక్తులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికీ వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వాలని, ప్రతి శిశువు టీకాలను యువిన్ పోర్టల్ ఆన్‌లైన్ చేయాలని భువనగిరి మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ యామిని శృతి అన్నారు. శనివారం భువనగిరి మండలంలోని హనుమాపురం మదిరే (కురుమగూడెం), బీఎన్ తిమ్మాపురంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి మాట్లాడారు. ప్రతి సెషన్‌లో ఏఈఎఫ్ఐ కిట్,డ్యూలిస్టు, ప్రతి ఆంటిజన్ అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. త్వరలో వయోజనులకు బీసీజీ టీకాను కార్యక్రమాన్ని నిర్వహణకు సంబంధించిన టార్గెట్ లిస్టు సిద్ధం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్లెదవాఖాన డాక్టర్ విజయ దుర్గ, కిరణ్, జ్యోతి ,సునంద మహమూనా,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో రైతు చీదరకంటి స్వామి (65) అనారోగ్యంతో మృతిచెందాడు.వారి కుటుంబానికి రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీ నర్సింహారెడ్డి, సంఘం డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బురుమహేందర్, సంఘం సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ, గుర్రం నాగరాజు, సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కమిటీ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని గౌస్‌నగర్ ప్రాథమిక కోన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల కమిటీ సమావేశం ప్రధానోపాధ్యాయులు సైదా అధ్యక్షతన నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల హాజరుశాతం, మౌలిక వసతులపై చర్చించారు. మధ్యాహ్నం భోజన పథకం, మంచినీటి వసతి, టాయిలెట్ల నిర్వహణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొన ఊపిరి వరకు తెలంగాణ కోసం పోరాడిన నాయకుడు ఆచార్య బాపూజీ

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యజించి కొన ఊపిరి ఉన్నంతవరకు పోరాడిన మహా నాయకుడు ఆచార్య బండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి సంఘం మండల గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి అన్నారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని పట్టణ పద్మశాలి సంఘం, వెల్లంకి గ్రామంలో చేనేత సహకార సంఘం, శ్రీ భావనరుషి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీ వద్ద ఉన్న వెల్లంకి గ్రామంలో ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వెల్లంకి మాజీ సర్పంచ్ పున్న నరసింహ, శ్రీ భవనరుషి పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంగరి జానయ్య, కొండ లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఐటిపాముల పెద్దులు, శంభులింగేశ్వర దేవాలయ చైర్మన్ వనం సత్తయ్య, నాయకులు అప్పం లక్ష్మీనర్సు, బడుగు రమేష్, కైరంకొండ నాగభూషణం, కొంగరి జానయ్య, పున్న వెంకటేశం, మిర్యాల భాస్కర్, కోడి పాండునాథ్, సురపల్లి యాదగిరి, బోడా సుదర్శన్, రాపోలు బలరాం, కైరం కొండ నందు, రచ్చ ఆనంద్, సంగిశెట్టి బాబు, చలమల్ల రమేష్, సురపల్లి మోహన్, గంజి చంద్రయ్య, గంజి చక్రపాణి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు వనం పురుషోత్తం, ఉపాధ్యక్షులు వనం నరసింహ, అంకం మురళి, రవ్వ సత్యనారాయణ, చిక్క బాబూరావు, తాటి భిక్షపతి, శంకరయ్య, గంజి భాస్కర్, మిర్యాల సత్తయ్య అంకం నరసింహ, వనం వెంకటేష్, రుద్ర వెంకటెష్, పున్న రాజీవ్, రావిటి రమేష్, చెరుపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో..



చౌటుప్పల్‌లో..

సంస్థాన్‌నారాయణపురం: మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం, విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చిన్నకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నారాయణపురం గ్రామానికి ఎన్నో సేవలు చేశారన్నారన్నారు.దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారన్నారు. తొలి, మలిదిశ తెలంగాణ పోరాటానికి తొలి ఉద్యమకారుడు అయ్యాడన్నారు.1969లో తెలంగాణ ఉద్యమాన్ని వదిలేస్తే ముఖ్యమంత్రి పదవి ఇస్తానన్న వదన్న మహా గొప్ప వ్యక్తి అన్నారు. పదవుల కంటే తెలంగాణ రాష్ట్రమే కావాలన్నా ఏకైక నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. ఆయన సేవల మరువలేవన్నారు. ఈ కార్యక్రమంలో సూరాపెల్లి శివాజీ, వంగరి రఘు, సురపల్లి వెంకటేశం, దోర్నాల అంజయ్య, మేకని రామకృష్ణ, సూరపల్లి జవహర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు సూరాపెల్లి జనార్దన, సూరాపెల్లి మోహన్, విడం వెంకటేశం, దోర్నాల భిక్షపతి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, పగిడిమర్రి విష్ణు, చిలుకూరి శ్రీను, గంజి వేణు, సింగం భాస్కర్,గర్దాస్ రాఘవేంద్ర,విడం చిన్న వెంకటేశం పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

రాజపేట: రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ, వర్ధంతి కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు, రాష్ట్ర జిల్లా మండల పద్మశాలి సంఘం నాయకులు, పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవా సమితి అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి లక్ష్మయ్యతో పాటు చౌటుప్పల్ మున్సిపల్‌చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీషపరమేష్, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహా, నాయకులు బడుగు మాణిక్యం, గుర్రం నర్సింహా, గోశిక రవి, ధనుంజయ, పాండు, నర్సింహా, గుర్రంరవీందర్, అమృతందశరథ, వర్కాలవెంకటేశంగౌడ్,సుంకరి జంగయ్య, పాశంరఘుపతి పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురంలో..

భూదాన్‌పోచంపల్లి: మంత్రి పదవి త్యాగం చేసి తెలంగాణ ఉద్యమానికి కృషి చేసిన లక్ష్మణ్‌బాపూజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ప్రొఫెసర్ తడక యాదగిరి అన్నారు. కొండ లక్ష్మణ్ బాబూజీ 12వ వర్ధంతి, 109 జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టోలు విజయలక్ష్మి శ్రీనివాస్ మెరుగు శశికళ, కర్నాటి అంజమ్మ, లవకుమార్, రమేష్‌గౌడ్,వెంకటేశం, రాజుయాదవ్, కృష్ణ,దామోదర్, వాసుదేవ్ సదస్సులో పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని అరూర్‌కు చెందిన బాసాని నర్సింహ అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు సీఎన్‌రెడ్డి సౌజన్యంతో 5,016 రూపాయలు, కాంగ్రెస్ నాయకులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో 5 వేల రూపాయలు, తుమ్మల నర్సయ్య సేవా సమితి ఆధ్వర్యంలో రూ.5 వేలను శనివారం మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర నర్సింహ, కోడితాలాకర్నాకర్, సుంకిశాల పరమేష్, బండారు నర్సింహారెడ్డి, కొసిరబోయిన లింగయ్య, కనకాచారి, ఎలిమినేటి పెంటయ్య, యాదగిరి, సంతోష్, ఆవుల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ లో రెయిన్‌బోడే వేడుకలు

నవతెలంగాణ-చండూరు



స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం మధ్యాహ్నం రెయినోబోడే కార్యక్రమం నిర్వహించారు. నర్సరీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు ఇంద్రధనస్సు ఆకారంలో ఏడు రంగుల దుస్తులు ధరించి ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంద్రధనస్సు మానవ జాతికి నూతన ఉత్సాహం, ఉత్తేజం ఇస్తుందని, ఈ ఇంద్రధనస్సులా విద్యార్థుల భవిష్యత్తు కూడా ఉజ్వలంగా, రంగులమయంగా, స్పూర్తిదాయకం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఇంచార్జి కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక,విజయ కుమారి, అధ్యాపక బృందం,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిది

నవతెలంగాణ-మునగాల

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిదని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు.బదిలీపై వెళ్ళిన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి అభినందన సభ శనివారం ర్వహించారు.ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని చెప్పారు.విధి నిర్వహణలో ఆమె క్రమశిక్షణగా వ్యవహరించే వారని గుర్తు చేశారు.పాఠశాల పిల్లలకు మంచి ర్యాంకులు వచ్చే విధంగా ఆమె కృషి చేశారని తెలిపారు.మునగ ల మోడల్ స్కూల్‌కు తెలంగాణ రాష్ట్రంలోనే మంచి గుర్తింపు ఉందన్నారు.ఈ పాఠశాల లోని పిల్లలకు స్టేట్ ర్యాంకులు వచ్చేందుకు ఆమె ఎంతో కృషి చేశారన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సహజమన్నారు.అంతకుముందు ప్రిన్సిపాల్‌తో పాటు బదిలీపై వెళ్లినపలువురు పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్ తదితరులు పాల్గొన్నారు.

తమకెందుకు రుణమాఫీ కాలేదని యర్రవరం సొసైటీలో అధికారులను నిలదీసిన రైతులు

- ఆగ్రహం వ్యక్తం చేసిన పీఏసీఎస్ సంఘం సభ్యులు

నవతెలంగాణ-కోదాడరూరల్



మండలపరిధిలోని యర్రవరం పీఏసీఎస్ పరిధిలోని 66 మంది రైతుల రుణమాఫీ కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు అధికారులను కార్యాలయంలో శనివారం నిలదీశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు అత్యవసర సమావేశం కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి 8 మంది సంఘ సభ్యులు హాజరయ్యారు. విషయం తెలుసుకున్న రైతులు తమ రుణాలను మాఫీ చేయాలని కోరారు.సంఘం చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఈవో హుస్సేన్,చైర్మెన్ శ్రీనివాసరావు తమ రుణాలను మాఫీ చేయాలని కోరారు.సంఘం సభ్యులకు రైతులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. సీఈవో హుస్సేన్‌ను మా రుణాలు ఎందుకు మాఫీ కాలేదని నిలదీశారు.అందరి రైతులకు రుణమాఫీ అయ్యి మళ్లీ రుణాలు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు తీసుకున్న రుణాల కన్నా తక్కువ రుణమాఫీ జరిగిందని, మరికొందరికి ఎక్కువ మొత్తంలో నగదు జమైందని పేర్కొన్నారు.చైర్మెన్, సీఈఓల మధ్య సమన్వయోపంతో తమకు అన్యాయం జరిగిందని లబోదిబోమన్నారు.ఇటీవల సీఈఓను సస్పెండ్ చేస్తూ పీఏసీఎస్ చైర్మెన్ వ్యక్తిగత తీర్మానం చేయడం పట్ల రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఈఓగా హుస్సేన్ ఉంటేనే తమకు న్యాయం జరుగుతుందని బాధిత రైతులు వాపోయారు. తక్షణమే హుస్సేన్‌ను విధుల్లోకి అనుమతించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. రుణాలు తీసుకుని రెండేండ్లవుతున్నా ఎందుకు పట్టించుకోవడంలేదని అధికారులను నిలదీస్తూ కుర్చీలను కార్యాలయంపై నుండి కిందకు విసిరివేయడంతో కుర్చీలు పగిలిపోయాయి. రైతులు ఆగ్రహంతో కార్యాలయం ముందు వర్షంలోనే నిరసన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అన్నెం వెంకట్ రెడ్డి,మంగమ్మ, సైదులు,నాన్‌రాజ్, ఆశీర్వాదం, రవీందర్,ఇడ్లపల్లి వెంకటేశ్వర్లు, సొసైటీ మాజీ చైర్మెన్ కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు లతీఫ్,మధు, వర్ధరావు, ఉద్దండు, సుజాత,గంగిరెడ్డి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే విమర్శలు

నవతెలంగాణ-కేతపల్లి



కాంగ్రెస్ అధికారం అధికారంలోకి వచ్చినాక అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వంపై పసలేని విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలోని కోర్లపాడు గ్రామంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచితంగా రూ.500 గ్యాస్ సిలిండర్, ఉచిత రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల బీమా పెంపు, 2 లక్షల రుణమాఫీ వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెరుమాల శేఖర్ మాజీ ఎంపిటిసి సభ్యుడు బొజ్జ సుందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి అంజయ్య ఎడ్ల ప్రవీణ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవు

- కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటివారినైనా ఉపేక్షించేంది లేదని కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు.హుజూర్‌నగర్ మండల పరిదిలోని బూరుగడ్డ గ్రామంలో ప్రభుత్వ భూమిని గతంలో హుజూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ వత్సవాయి జగదీష్, తల్లి ఇందిర, సోదరి మడిపల్లి స్వప్న, పచ్చిపాల ప్రియాంకల పేరు మీద సర్వే నెంబర్‌ను 602/ 122/1, 1041 /144, 1041/368/3/ 2/ 5, నవంబర్ 2019 నుండి ఫిబ్రవరి 2020 మధ్యకాలంలో వారి పేరు మీద మొత్తం 36 ఎకరాల 23 కుంటల భూమి వారి పేరు మీద మార్చినట్లు గుర్తించామని తెలిపారు.హుజూర్‌నగర్ మండలంలోని ప్రభుత్వభూముల వివరాలను పరిశీలిస్తున్న క్రమంలో కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్‌కు వచ్చిన అనుమానంతో ఆర్డీవో శ్రీనివాస్‌లను బూరుగడ్డ రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని గతంలో ఆదేశించినట్లు విచారణలో అక్రమంగా కంప్యూటర్ ఆపరేటర్ వత్సవాయి జగదీష్ తమ కుటుంబ సభ్యుల పేరు మీద భూమి మార్చినట్లు విచారణలో తేలిందన్నారు. అప్పటి తహసీల్దార్; ఇతర అధికారులపై కూడా ఆదేశించినట్లు తెలిపారు.ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



టౌన్ లెవల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు, ప్రియదర్శిని సంఘం సభ్యులపై చర్యలు తీసుకోవాలి

- ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి

నవతెలంగాణ-సూర్యాపేట

టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు వెన్న కవిత, ప్రియదర్శని సంఘ సభ్యురాలు భాగ్యమ్మలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రిసోర్స్ పర్సన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి డిమాండ్ చేశారు.శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తీసుకున్న పొదుపు సంఘం డబ్బుల నిమిత్తం రికవరికి వెళ్తే పదేళ్లుగా లెక్కలు చూపించకుండా లేనిపోని నిందలు మోపి తమను తొలగించాలని జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి మారాల్సి ఉండగా ఒక్కరే పది సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నారని విమర్శించారు. అరకొర వేతనాలతో కుటుంబం గడవని పరిస్థితి నెలకొందని అలాంటి తమపై నిందలు మోపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని తక్షణమే ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.తమపై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తమ సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ల అన్నపూర్ణకు దరఖాస్తు అందజేశామని గుర్తు చేశారు. వారిపై చర్యలు తీసుకొని పక్షంలో సోమవారం కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలు కోతి పద్మ, కోల మంగ, బీబీ, మంత్రాల పద్మ, గోన విజయమ్మ, కప్పల పద్మ, నూర్జహాన్, రెహనా, లక్ష్మీ ప్రియ, రజినీ, నాగమణి, రాణి, నాగమణి, కట్ట రాజేశ్వరి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ చట్టం కింద చేపట్టిన పనులను రూరల్ డెవలప్మెంట్ అడిషనల్ సెక్రెటరీ అనిల్‌కుమార్ సందర్శించారు.శనివారం వివిధ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీపనులను రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ అనిత రామచంద్రన్, కలెక్టర్ హనుమంతు కె.జెండగేతో కలిసి వివిధ గ్రామాలను సందర్శించారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామములో జరుగుతున్న ఉపాధిపనులను పర్యవేక్షించారు ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమములో భాగముగా మొక్క నాటారు చౌటుప్పల్ మండల ఉపాధి హామీ కంప్యూటర్ సెంటర్‌ను సందర్శించి అమలు తీరు, రికార్డుల పరిశీలన చేశారు.అనంతరం పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామములో మహిళా సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. జలాల్‌పురం గ్రామములోని స్వామి రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ సందర్శించి అక్కడ జరుగుతున్న ట్రెయినింగ్ ల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ స్పెషల్ ఆఫీసర్ సఫియుల్లా, స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ సురేష్‌బాబు, స్థానిక సంస్థల అధినం కలెక్టర్ కే.గంగాధర్, జిల్లాపరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడిషనల్ పీడీ సురేష్ , గ్రామీణాభిద్ధి శాఖ ఇతర అధికారులు , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎంపీఓలు, సెర్ప్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు చెల్లించలేదని విద్యార్థులను నిర్బంధించిన పాఠశాల ఎదుట ధర్నా

- లిటిల్ ఫ్లవర్ పాఠశాలపై విచారణ

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణంలో ఫీజు చెల్లించలేదని స్కూలు యాజమాన్యం విద్యార్థులను నిర్బంధించిన సంఘటనపై విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఫీజు చెల్లించని ఇద్దరు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు సాయంత్రం వరకు పాఠశాలలో ఉంచడంతో విద్యార్థి సంఘాలు ధర్నాకు దిగాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ప్రశ్నించగా తిరిగి చెల్లించి వారిని తీసుకెళ్లాలని సూచించినట్లు సంఘాల ఆరోపించాయి. ఈ విషయంపై దేవరకొండ మండల ఎంఈఓ మాతృనాయక్ శనివారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ప్రవేటు పాఠశాలలో విచారణ చేపట్టారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో యూకేజీ, ఎల్కేజీ, 6, 7 తరగతుల విద్యార్థి విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఫీజులపై ఒత్తిడి చేశారని ప్రశ్నించి ఎంఈఓ విచారణ చేసినట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఫీజుల చెల్లించే విషయంలో పాఠశాల యాజమాన్యం తమ వద్ద ప్రస్తావన చేయరని ఫీజుల విషయంపై మా తల్లిదండ్రులకే ఫోన్ చేసి ఫీజు విషయాలు అడుగుతారని తెలిపారు. శుక్రవారం సాయంత్రం పాఠశాలలో లేటుగా ఉంచిన విద్యార్థులు తల్లిదండ్రులని వివరణ అడగగా వారే స్వయంగా ఈ సంఘటనను తప్పుగా అర్థం చేసుకున్నామని తల్లిదండ్రులు రాతపూర్వకంగా వివరణ ఇచ్చినట్లు ఎంఈఓ తెలిపారు. యాజమాన్యం విద్యార్థులను ఎటువంటి ఫీజు అడగలేదని, వారిని నిర్బంధించలేదని కరస్పాండెంట్ రాతపూర్వకంగా రాసి ఇచ్చినట్లు ఎంఈఓ మాతృనాయక్ తెలిపారు. విచారణ రిపోర్టుజిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పించినట్లు తెలిపారు.

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి



నవతెలంగాణ-గుండాల

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యాశాఖలో ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు,పోతరబోయిన సత్యనారాయణలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.శనివారం పెద్ద పడిశాల,మరిపడిగ గ్రామాలలో ప్రభుత్వ పాథమిక పాఠశాలను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సందర్శించారు.విద్యార్థులను, ఉపాధ్యాయులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల వారీగా గదులు, ఉపాధ్యాయులు, స్వీపర్లు,తాగునీరు, మూత్రశాలలు,మరుగుదొడ్లు ప్రహరీ గోడలు,గేట్లు మొదలైన మౌలిక సదుపాయాలు లేని కారణంగా ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు ఇష్టపడటం లేదని తెలిపారు.గుండాల మండలంలో బుర్జుబావి,నూనెగూడెం ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు లేక మూతపడగా,గుండాల,పాచిల్ల, రామారం, గంగాపురం, వంగాల,వస్తాకొండూరు, అనంతారం, మరిపడిగ, టి.షాపురం, వెల్మజాల మొదలైన పది పాఠశాలల్లో ఐదు తరగతులు అని సబ్జెక్టులకు గాను ఒకే ఒక్క ఉపాధ్యాయునితో కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలో అత్యధికంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల ఆడపిల్లలను మాత్రమే చదివిస్తుండగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్న ప్రభుత్వ హామీ అమలు కావడం లేదని విమర్శించారు.ఇట్టి విషయమై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ చేయగా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయం చేరవేస్తామన్నారని తెలిపారు.మరోపక్క ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్ ,డ్రెస్,ట్రావెలింగ్,టై,బెల్టు, బూట్లు, పుస్తకాలు,పరీక్ష, విహారయాత్ర ఇంకా అనేక రకాల ఫీజులతో పేద, మధ్యతరగతి కుటుంబాలను ఫీజుల పేరుతో పీల్చి పిప్పి చేస్తున్నా ప్రభుత్వం చూసి చూడనట్లు చోద్యం చూస్తుందని విమర్శించారు. ప్రయివేట్ పాఠశాలలో ఇంటర్మీడియట్,డిగ్రీ అర్హత గల ,అర్హతలు లేని సిబ్బందిని నియమించి అతి తక్కువ వేతనాలు ఇస్తున్నా కూడా జిల్లా విద్యాశాఖ అధికారులుచర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

సీపీఐ(ఎం)పులిగిల్ల గ్రామ శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శి ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండ రూరల్





పులిగిల్ల గ్రామంలో శుక్రవారం జరిగిన సీపీఐ(ఎం) గ్రామశాఖ 11వ మహాసభలో నూతన కార్యదర్శిగా బుగ్గ చంద్రమౌళి,సహాయ కార్యదర్శిగా వేముల నాగరాజు లు ఎన్నికయ్యారని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో పల్లె దవాఖానకు నూతన భవనాన్ని నిర్మించాలని,పులిగిల్ల నుండి కెర్చిపల్లి వరకు అద్వాన్నంగా మరీనా బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రహరీ గోడను పూర్తిగా నిర్మించాలని, పులిగిల్ల నుండి కదిరేణి గూడం వరకు బీటీ రోడ్డును నిర్మించాలని, గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు 5లక్షల ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని, అర్హత కలిగి పెన్షన్లు రాని వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని తీర్మానాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

పీఆర్‌టీయూ అర్బన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శి ఎన్నిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ పీఆర్‌టీయూ టీఎస్ యూనియన్ అర్బన్ శాఖ అధ్యక్షులుగా శ్రీ వట్టిపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి వరలక్ష్మి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పిఆర్టియు టీఎస్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక కార్యక్రమం నాగార్జునసాగర్ పైలాన్ లోని మోడల్ హై స్కూల్ లో నిర్వహించడం జరిగింది.అనంతరం అసోసియేట్ అధ్యక్షులుగా ప్రసాద్, మహిళా కార్యదర్శిగా గగనేశ్వరి ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిక్షం గౌడ్, వడ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దవూర మండల అధ్యక్షులు వీరారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు పాపిరెడ్డి, మాజీ అధ్యక్ష కార్యదర్శులు ప్రకాష్, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు విద్యార్థులు యువకులు దూరంగా ఉండాలి



- చండూరు సీఐ వెంకటయ్య

నవతెలంగాణ-మునుగోడు

మాదకద్రవ్యాలకు మత్తుపదార్థాలకు విద్యార్థులు యువకులు దూరంగా ఉండాలని చండూరు సీఐ వెంకటయ్య సూచించారు . శనివారం మండలంలోని కొంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వేదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ నిర్మూలన పై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం , పోలీస్ యంత్రాంగం డ్రగ్స్ నిర్మూలన కోసం అహర్నిశలు కష్టపడడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలు , పట్టణ ప్రాంతాలలో ఈ మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత, విద్యార్థులు దొంగతనాలకు, దోపిడీలకు మహిళల పైన అగైత్యాలకు పాల్పడి ఎంతోమంది విద్యార్థులు యువకులు తమ జీవితాలను కోల్పోతున్నారన్నారు . ఈ వయసులో సరైన నిర్ణయాలు తీసుకోకపోతే జీవితాంతం అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో పాల్గొని గెలుపొందిన కొంపెల్లి పాఠశాల విద్యార్థులకు వేదిరే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. వేదిరే ఫౌండేషన్ సభ్యులు, ఆలయ చైర్మెన్ వేదిరే విజేందర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మునుగోడు ఎస్ఐ వేంకటేశ్వర్లు , అమ్మ పాఠశాల చైర్మన్ మోగుదాల శ్యామల , పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయాంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల పైగా స్కాలర్‌షిప్,ఫీజురీయాంబర్స్‌మెంట్ పెండింగ్లో ఉందన్నారు. ఇంటర్మీడియట్ అయిపోయిన విద్యార్థులకు టిసి,మెమో, కండక్ట్ సర్టిఫికెట్ తీసుకునే సమయంలో కళాశాల యజమాన్యం నుండి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులు రోడ్ల మీదికి వచ్చి ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, ఇద్దిరాములు,రాకేష్, చరణ్, మనోహర, కావ్య, అనూష, రూప, మౌనిక, వ్యశాలి,అనూష, భానుప్రియ, నందిని, ఇందు, మాళవిక, మహాలక్ష్మి కిర్తన, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- సీఐ నవీన్ కుమార్

నవతెలంగాణ- చింతపల్లి

యువత , విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీఐ నవీన్ కుమార్ అన్నారు. శనివారం మండలం లోని గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర్ నగర్ (మాల్) జెడ్ పి హెచ్ఎస్‌లో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. నవ సమాజ స్థాపన కోసం విద్యార్థులు యువత కృషి చేయాల్సిన అవసరముందన్నారు. అనంతరం అధ్యాపకులు సీఐ నవీన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చేల్లం పాండురంగారావు, గోడుకొండ్ల పంచాయతీ కార్యదర్శి జేరుపుల పద్మ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలుకృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం ఎండి .అన్వర్, గోపాల్, ప్రవీణ్ శర్మ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని వద్ద ఎమ్మెల్యే వీరేశం పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ప్రతిష్టాపన చేసిన గణపతి విగ్రహాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంతటి భిక్షమయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ -నకిరేకల్



మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన అంతటి బిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్య గౌడ్, ఉపాధ్యక్షులు భూపతి వెంకట్ నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి చనగాని రవి గౌడ్, కోశాధికారి కొండ యాదగిరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు కొండ శ్రీను గౌడ్ , మాధగోని వెంకన్న గౌడ్, సొసైటీ సభ్యులు గుడుగుంట్ల రవి గౌడ్, కర్నాటి సైదులు గౌడ్, అంతటి రఘు గౌడ్ నివాళులర్పించారు.

యువకుడి ఆత్మహత్య

నల్లగొండ-క్లాక్‌టవర్

యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నల్లగొండ పట్టణంలోని గిరకబావిగూడెంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గిరకబావిగూడెంకు చెందిన చిలకరాజు రాజు (27) పదేండ్లుగా వీటీకాలనీలో ఇస్త్రీ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తండ్రి ఇస్తారి ఈ మధ్యకాలంలోనే మరణించారు. దీంతో రాజుమీద కుటుంబ భారం మీద పడటంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఎవరు లేని సమయం చూసి ఇంటిలో ఉరేసుకోని చనిపోయాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న రజక సంఘం జిల్లా అధ్యక్షులు చిలకరాజు చెన్నయ్య, మోడ్రన్ దోభీఘాట్ ఉపాధ్యక్షులు యలిజాల శంకర్, దామనూరి శ్రీనివాస్, నాయకులు నలపరాజు సైదులు, పగిళ్ల సైదులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో ఏడీఏ తనిఖీ

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.వేణుగోపాల్ శనివారం తనిఖీ చేశారు. ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అమ్మాలని అధిక ధరలకు విక్రయించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతిదానికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. ఎరువులను కొనుగోలు చేసిన ప్రతి రైతు వివరాలను ఈ పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణ యజమానుదారులకు సూచించారు. ఎరువుల కొనుగోలు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేయటం జరిగింది. మండలంలో రేషన్ కార్డు లేకపోవడంతో రుణ మాఫీ కానీ 220 మంది రైతులు మండల వ్యవసాయ అధికారికి ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి మల్లేష్ , ఏ ఈ ఓ జగన్, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | సెప్టెంబర్ 22, 2024 | www.navatelangana.com

నేడు బుద్ధవనానికి 200 బైకులతో నిర్వహణ రైడ్ ర్యాలీ

- టీజీ టీడీసీ, ఎండి,బుద్ధవనం ప్రత్యేకాధికారి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణా పర్యాటకాభివృద్ధి సంస్థ (టీజీటీడీసి)హైదరాబాద్ బైకు రైడర్స్‌తో కలసి 200 మోటార్ సైకిళ్లతో నాగార్జున సాగర్‌లోని బుద్ధవనానికి 'నిర్వాణ రైడ్' అనే ర్యాలీని నేడు (ఆదివారం)నిర్వహిస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, బుద్ధవనం ప్రత్యేకాధికారి, ఎన్.ప్రకాష్‌రెడ్డి తెలిపారు. హైదరాబాదులోని ది ప్లాజా హోటల్ వద్ద ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు మోటారు సైకిళ్లర్యాలీని పర్యాటక, సాంస్కృతిక శాఖా మాత్యులు జూపల్లి కృష్ణారావు, జెండా ఊపి ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో తెలంగాణా పర్యాటకశాఖ వృద్ధి సంస్థ చైర్మెన్, పటేల్ రమేష్‌రెడ్డి, పర్యాటకశాఖ ముఖ్యకార్యదర్శి, వాణీప్రసాద్ పాల్గొంటారని తెలిపారు.ఈ ర్యాలీ బుద్ధవనానికి మధ్యాహ్నం 12:00 గంటలకు చేరుకొంటుందని, ఆ తరువాత మోటారు బైకు రైడర్స్, బుద్ధవనాన్ని సందర్శిస్తారని తెలిపారు.

గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులకు సన్మానం

నవతెలంగాణ -నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్, ఉపాధ్యక్షులు ధనుంజయ గౌడ్ శనివారం హైదరాబాదు నుండి ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్తూ మార్గమధ్యలో నకరేకల్ లోని గౌడ సంఘం కళ్యాణ మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారిని నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ గౌడ సంఘం కళ్యాణ మండపంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు భూపతి వెంకట్ నారాయణ గౌడ్, కోశాధికారి కొండ యాదగిరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మాధగోని వెంకన్న గౌడ్, కొండ శ్రీను గౌడ్ పాల్గొన్నారు.



ఆరోగ్యమిత్రల వేతనాలు పెరిగాయ్!

- డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా గుర్తింపు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఆరోగ్యమిత్రలు చాలీచాలని వేత నాలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ఉన్నత విద్యావంతులుగా ఉండీ.. కంప్యూటర్ పరిజ్ఞానంతో ఆయా ఆసుపత్రుల్లోన ఆరోగ్యశ్రీ ట్రస్ట్‌లో 17 ఏండ్లుగా ఆరోగ్యమిత్రలుగా పనిచేస్తున్న కూడా నాలుగో తరగతి స్థాయి ఉద్యోగికి ఇచ్చిన వేతనం కూడా రాకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టమైపోయింది. ఎంతో కాలంగా తమ వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని ఆరోగ్యశ్రీ ట్రస్ట్, రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో సంఘం రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు జిల్లాలో కూడా మూడు రోజులుగా సమ్మె బాటపట్టారు. దీంతో జిల్లాలోని ఆరోగ్యశ్రీ అమలవుతున్న సుమారు 18 ప్రభుత్వ ఆసుపత్రులు, 30 ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు ఆకస్మికంగా నిలిచిపోయి పేద, మధ్యతరగతి వర్గాల్లోని రేషన్ కార్డు కలిగి ఉండి ఆరోగ్యశ్రీ సేవలు అందుకోవాల్సిన రోగులు సేవలకు దూరమయ్యారు. రాష్ట్ర వ్యాప్త నిరసనలకు దిగొచ్చిన ప్రభుత్వం శుక్రవారం హైదరాబాద్‌లో ఆరోగ్యమిత్రల సంఘం నాయకులతో వైద్యా శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. దీంతో వారు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం నుంచి వీరు యధావిధిగా విధులకు హాజరు కానున్నారు.



గతంలో రూ.15,600 వేతనం ఉండగా తాజాగా రూ.19,500 చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది. వారిని ఇక నుంచి డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా గుర్తిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

17 ఏండ్ల సేవలకు లభించిన గుర్తింపు..

జిల్లా పరిధిలోని సుమారు 18 ప్రభుత్వాసుపత్రిలో, 30 ప్రైవేట్ హాస్పిటల్‌లో 45 మంది ఆరోగ్యమిత్రలు సేవలందిస్తున్నారు. మూడు రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెబాట పట్టిన వారి గోడును ప్రభుత్వం పట్టించుకుని ఎట్టకేలకు పరిష్క రించడంతో వారిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతు న్నాయి. ఇక నుంచి వారంతా డాటా ఎంట్రీ ఆపరే టర్లుగా ఉద్యోగ సేవలందించనుండటం, పెరిగిన వేతనాలు తీసుకోనుండటంతో వారి కుటుంబాలు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

సీఎం, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం...

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శ్రీ ఉద్యోగుల సంగం సీఐటీయూ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా చేసిన సమ్మెకు ప్రభుత్వం స్పందించి డిమాండ్స్‌ను అంగీకరించి. దీంతో శనివారం జిల్లాలోని ఆరోగ్య మిత్రలు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ సంఘం జిల్లా అధ్యక్షుడు గోలి నాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సైదులు,రాష్ట్ర కమిటీ సభ్యులు నరేష్ కుమార్, గోవిందరెడ్డి, లింగస్వామి, చెరుకు మల్లయ్య, వేణు, బోజ నాయక్, రామలింగయ్య, నాగరాజు, రాధా, వినోద, శశికళ, రోజమ్మ, కవిత, సరిత, పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..
తుమ్మల వీరారెడ్డి (సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు)

మూడవరోజు సమ్మెకు ప్రభుత్వం దిగి వచ్చింది ప్రస్తుతం వైరల్ జ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో రోగులకు టెస్టులు నిలిచిపోయాయి. రిఫర్ చేయడానికి డేటా ఆపివేశారు. ఈ సందర్భంలో ప్రభుత్వం వెంటనే దిగివచ్చి చర్చలు జరిపి వేతనాలు పెంచడం అభినందనీయం. డిపిఓ క్యాడర్‌కు బదులు డీఈవో క్యాడర్ ఇచ్చారు. టిఎ, డిఎ తో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరించాలని కోరుతున్నాం. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1000 మంది ఆరోగ్య మిత్రలకు 17 సంవత్సరాలుగా పోరాటం చేసిన ఎలాంటి ఉపయోగం జరగలేదు. ఇప్పుడు ఉపశమనం జరిగింది. దీన్ని మేము స్వాగతిస్తున్నాం.

పోరాటాల ద్వారానే ప్రజాసమస్యలు పరిష్కారం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-మద్దిరాల



ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని పోలుమల్ల గ్రామంలో ఆ పార్టీ మండల నాయకులు పాతూరి మల్లారెడ్డి అధ్యక్షతన గ్రామ శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి సంతాపం తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలంటే ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలపై భారాలు మోపుతూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు. ప్రశ్నించే శక్తిలపైన,అభ్యుదయ వాదుల పైన దాడులు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నత్తనడకన అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం జాడలేవన్నారు. పోలుమల్ల గ్రామంలో మల్లు స్వరాజ్యం హాయంలో పేదలకు పంచిన ఇళ్ల స్థలాలను పేదలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. . అనంతరం ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా ఆకుల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండల నాయకులు చిదిరాల నారాయణ గ్రామ శాఖ నాయకులు అచ్చయ్య వల్లపు వీరస్వామి, వల్లపు మల్లయ్య, రాంబాబు, రేసు వెంకన్న, మామునూరి మల్లయ్య చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమపథకాలను ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో జేసీఎస్ కార్యాలయంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కోరారు.శనివారం స్థానిక జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కార్మికులనుండి వస్తున్న సేజ్ డబ్బులను ఇతర రంగాలకు ఖర్చు పెడుతూ కార్మికుల యాక్సిడెంట్లు గానీ ఇతర పెండింగ్ క్లయిమ్స్ కోసం ఖర్చు పెట్టడం లేదని తెలిపారు.భవన నిర్మాణ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విధాల ఆర్థికవనరులను జమ చేస్తున్నారని కానీ చట్టప్రకారంగా కార్మికుల కేటాయించాల్సిన బడ్జెట్‌లో వారికి కేటాయించకపోవడం చాలా దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు సోములు, ప్రసాద్, రమేష్, బిట్టు గోవింద్, తులసి ,కృష్ణ పాల్గొన్నారు.



ఉన్నత లక్ష్యాల వైపు ప్రయాణించాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

విద్యార్థులు కష్టపడి ఉన్నత లక్ష్యాల వైపు ప్రయాణించాలని శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల,సాయికృపా డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక పట్టణకేంద్రంలోని వైఎస్ఆర్ గార్డెన్‌లో నూతన విద్యార్థుల స్వాగతసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విలువలు అలవర్చుకొని కష్టపడి ఉన్నతలక్ష్యాల వైపు ప్రయాణించాలని కోరారు.ఈ విద్యా సంస్థ విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ విద్యార్థుల ఉన్నత శిఖరాల వైపు ప్రయాణించేటట్లు తోడ్పాటును అందిస్తున్నా మన్నారు. విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో వస్తున్న రుగ్మతలను రూపుమాపేందుకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ స్వాగత సభలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు కొలను శ్రావణ్ రెడ్డి,మహమ్మద్ యాకుబ్, బాబా,అధ్యాపక బృందం మహేందర్, వీరయ్య, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్,అనూష, రామాంజనేయులు,రామకృష్ణ, దీపిక, హారిక,రాజు,మోహిన్ మాధవి, రమేష్,శ్యాం పాల్గొన్నారు.



వృద్ధులు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రభుత్వం ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్‌వెన్‌రెడ్డి రాజు తెలిపారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ ఆయుర్వేదిక వైద్యశాల ఆధ్వర్యంలో డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ ప్రభుత్వం 50 ఏండ్లకు పైబడిన వృద్ధులకు వృద్ధాప్య వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసింది. ఈ శిబిరంలో వైద్యులు వృద్ధులు, పారిశుధ్య కార్మికులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, వైద్య బృందం, ఆయుష్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ శ్రీవల్లి, డాక్టర్ కాటంరాజు, డాక్టర్ సల్మా సుల్తానా, డాక్టర్ గీత, డాక్టర్ నరేశ్, కానుగుల వెంకటయ్య, ఎమ్‌డి.ఖలీల్, పారిజాత, మంగ, రేణు, హనుమాన్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతోనే క్రీడలలో రాణించొచ్చు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కృషి, పట్టుదలతోనే క్రీడాకారులు క్రీడలలో రాణించవచ్చని ప్రభుత్వ విప్ వీర్ల ఐలయ్య అన్నారు. 28వ పాఠశాల క్రీడల్లో భాగంగా, ఆలేరు మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడోత్సవాల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ,రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగి యాదాద్రి భువనగిరి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు రెండు శాతం ఉద్యోగ రిజర్వేషన్ ఇస్తుందని త్వరలోనే ప్రభుత్వం సీఎం కప్పును తెలంగాణ రాష్ట్ర మొత్తం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం విజేత లేనటువంటి జట్లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల ,నోడల్ అధికారి మండల నోడల్ అధికారి ఎర్ర లక్ష్మి , వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య, జి మధుసూదన్ ,మాదాని జోసెఫ్, రీటా, వసంతకుమారి, ఆర్ కవిత, నాగలక్ష్మి, పూలకుమార్, భాస్కర్, నరేష్, సందీప్, శ్రీలత,మనిషా, శివ,భీమేష్, నిర్మల తదితరులు పాల్గొన్నారు

నివాళులర్పించిన రాంచందర్‌నాయక్

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలో చింతపల్లి తండా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్ మాతృమూర్తి జటావత్ ఝంకా అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం ఆమె మృతదేహాన్ని ట్రైకార్ మాజీ చైర్మెన్, ఆల్ ఇండియా బంజారా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామ్ చందర్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, అంజయ్య యాదవ్ పీఏసీఎస్ చైర్మెన్ గుంటక వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి,గజ్జల లింగారెడ్డి, నడ్డి లింగయ్య పీఏసీఎస్ మాజీ చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి, బోయ నరేందర్ రెడ్డి, మునిరెడ్డి, నాగార్జునసాగర్ నాయకులు, మాజీ సర్పంచ్ బిక్ష నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రమావత్ శ్రీకర్ నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు, రమావత్ రవి నాయక్,వెంకట్ రెడ్డి,వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి,రమేష్ నాయక్,రాజశేఖర్ నాయక్, రాజు నాయక్, సోమని నాయక్,బాలాజీ నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ మంత్రికి సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్రంలో ఆరోగ్య శాఖలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి ఆరోగ్య మిత్రలకు (డీఈఓ) గా ఒక నిర్దిష్టమైన క్యాడర్‌ను కల్పించినందుకుగాను శనివారం హైదరాబాదులోని సచివాలయంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి రాష్ట్ర ఆరోగ్య మిత్రాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కేజీబీవీ పాఠశాలలో వైద్య పరీక్షలు



నవతెలంగాణ-నాంపల్లి

పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ చింతపల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో కిషోర్ బాలికలకు నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇస్రత్ ఉన్నిసా పాల్గొని పౌష్టికాహార ప్రాముఖ్యత, పరిశుభ్రత గురించి విద్యార్థినిలకు తెలియపరిచారు. స్థానికంగా దొరికే పండ్లు కూరగాయలు ఆకు కూరలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని డి.విజయశ్రీ గారు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పి. విజయలక్ష్మి, వి.మమత ఏఎన్ఎం పుష్ప, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతాం

నవతెలంగాణ-చండూరు

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని సీపీఐ(ఎం) గట్టుప్పల మండల నూతన శాఖ కార్యదర్శులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, పెదగాని నరసింహ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన శాఖ మహాసభలో నూతనంగా ఎన్నికైన సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,రేషన్ కార్డు లేని నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. గట్టుపల్, పుట్టపాక మధ్యన ఉన్న ఫార్మా కంపెనీ వద్దని పోరాటాలు నిర్వహించామని తెలిపారు.



కుక్కల దాడిలో బెంబేలెత్తుతున్న పట్టణ ప్రజలు

- గాయాలపాలవుతున్న చిన్నారులు, వృద్ధులు

నవతెలంగాణ-మోత్కూర్



వీధికుక్కలతో భయాందోళనకు గురవుతున్నామని ప్రజలు చిన్నపిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం తలపాక ఉదయ్ అనే బాలుడు పై, రాత్రి ఒక్కసారిగా కుక్కలు దాడి చేయడంతో గాయాలపాలయ్యాడు. ఏ రోడ్డు చూసినా, ఏ వీధి చూసిన వీధి కుక్కలు కనబడిన వారిపై దాడులకు దిగుతున్నాయి.రాత్రి సమయంలో మరి ప్రాణాంతకంగా మారుతున్నాయి.వీటి దెబ్బకు ద్విచక్ర వాహనదారులు భయాందోళనకు గురై కిందపడి ఆసుపత్రి పాలవుతున్నారు వీదిగుంట,రోడ్ల నుండి వెళ్తుంటే ఎటు నుంచి వచ్చి దాడి చేస్తాయో అని, ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి.ప్రజలు బయటికి వెళ్లాలంటే జంకుతున్నారు.పురపాలిక అధికారులు స్పందించి వీధికుక్కల బెడద నుంచి రక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.మున్సిపల్ కేంద్రంలో ఉన్న పీహెచ్‌సీలో కుక్క కరిచిన చోట వేయాల్సిన రేబిస్ వ్యాక్సిన్ లేకపోవడంతో హైదరాబాద్‌కు పోవాల్సిన పరిస్థితి ఏర్పాటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోత్కూర్‌లో 30పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసినట్లయితే.మోత్కూర్, గుండాల, అడ్డగూడూరు,మండలాల, గ్రామీణ ప్రజలకు ఆత్మకూరు, అమ్మనబోలు. గ్రామాల ప్రజలకు అన్నిరకాలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులను ఉపసంహరించాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ఉపాధ్యాయుల అసంబద్ధ సర్దుబాటు ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముల్కలపల్లి పెంటయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలో ఆ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీచేసిన మార్గదర్శకాలు ప్రాథమిక పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతుందన్నారు.కాలం చెల్లిన 2015 నాటి రేషనలైజేషన్ నిబంధనలను అమలు చేయాలని 10 మంది విద్యార్థులకు 1 టీచర్ ,60 వరకు 2 టీచర్లు అనే నిబంధనతో ప్రాథమిక పాఠశాలలు ఏ విధంగా బలోపేతం చేయాలో అధికారులే సూచించాలన్నారు.ప్రాథమిక పాఠశాల లకు సంఖ్యతో సంబంధం లేకుండా 50 లోపు విద్యార్థులు ఉన్న స్కూల్స్ కు 3 ఉపాధ్యాయులను 50 నుండి 100 వరకు ఉన్న స్కూల్స్ కు 5 గురు ఉపాధ్యాయులను కేటాయిస్తూ ప్రతి పాఠశాలకు ఒక ప్రధానో పాధ్యాయ పోస్టును మంజూరు చేయాలన్నారు. ఈ .కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా, ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి,మండల అధ్యక్షులు మన్నెం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వట్నాల కుమారస్వామి,అశోక్‌రెడ్డి,బేతి శ్రీనివాసులు వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని గిరి జన బాలుర ఆశ్రమపాఠశాల ప్రధానో పాధ్యాయులు దిరావత్ బాలోజీ నాయక్ కు ఈ నెల 18 న అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలోని ఫంక్షన్ హాల్లో స్థానిక ఎంఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. శనివారం ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘన సన్మానం చేశారు.



తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-చండూరు

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ వెంకటమ్మ , సూపర్వైజర్ యాదమ్మలు తెలపారు. 7వ నెల నుండి పాలతో పాటు అదనపు ఆహారం అందించాలని అన్నారు. మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్ మాసంలో భాగంగా కిషోర్ బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించారు. అనంతరం ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు అదనపు పోషకాహారం ఇవ్వాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, స్కూల్ హెడ్మాస్టర్, పల్లె దవాఖాన సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశలు ,తల్లులు పాల్గొన్నారు.



పోషణ మాసోత్సవాలు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని రాంరెడ్డిపల్లి,శివన్నగూడ గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్లు యశోద,శ్రీలత మాట్లాడుతూ మహిళలకు రక్తహీనత పై అవగాహన కల్పించడం జరిగింది.పౌష్టికాహారమైన చిరుధాన్యాలు,పప్పు దినుసులు,ఆకుకూరలు,పాలు పండ్లు,పిండి పదార్థాలు కలిగిన ఆహారం తీసుకుంటే ఐరన్ లోపాన్ని నివారించవచ్చని వివరించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన,అక్షరాభ్యాసము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి నజీరా,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు,హెల్త్ సిబ్బంది,తల్లులు పాల్గొన్నారు.

వేములపల్లి: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ రజిని అన్నారు. శనివారం మండలంలోని మంగాపురం గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిషోర్ బాలికలు రక్తహీనతకు గురికాకుండా ఐరన్ ఉన్న పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు ,పండ్లు ,పాలు ,గుడ్లు ,చాపలు ఆహారంలో ఉండేలా చూడాలన్నారు. పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే ముర్రు పాలు అందించాలన్నారు. బాల్య వివాహాలు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కళావతి, జ్యోతి ,సంజాత ,దేవకమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం బాలరక్ష భవన్ నుండి జిల్లా బాలల పరిరక్షణ విభాగం,ఐసిడిఎస్ ఆధ్వర్యంలో..పిల్లల చట్టాలు ,వారి సమస్యలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.మంగ పోషణ మాసోత్సవం సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు మంచి ఆహారం తీసుకోవాలని ,పరిశుభ్రత పాటించాలని పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ ఏ.శోభారాణి, స్పెషల్ ఆఫీసర్ ఆర్ సుస్మిత మాట్లాడుతూ ఆడపిల్లలు చాలా ధైర్యంగా ముందుకు వెళ్లాలని తెలిపారు . కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, కవిత,వాణిశ్రీ, కళావతి, ఇందిరా,యశోద ,శిరీష ,సంతోష, సునీత అంగన్వాడీ టీచర్ జి . కవిత పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం మంజూరు పత్రం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో శనివారం అభయస్తం మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్దిదారులకు రూ.500 గ్యాస్ సిలెండర్ ప్రొసీడింగులులను శనివారం మున్సిపల్ చైర్మెన్‌శాగంటి అనసూయ రాములుఅందజేశారు.ఈ కార్యక్రమంలో యం. సంధ్య మాణిక్యమ్మ,సుకన్య, రేణుక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ఇటీవల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ బాలాజీ నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిలు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలో రాణించి పుట్టిన ఊరికి, తల్లిదండ్రులకి పేరు తీసుకురావాలన్నారు. క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరిక దారుణ్యానికి ద్వారా పడతాయని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రవి, నాయకులు నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం ఢీకొని యువకుడి దుర్మరణం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలో శనివారం ఉదయం 07:20 గంటలకు రాజస్థాన్ ధాబా ఎదురుగా ఇందుగుల గ్రామం మలపరాజుగూడెంకు చెందిన పుట్టా శేఖర్ బిక్షమయ్య వయస్సు 32 సంవత్సరాలు అతను తన Passion Plus No. AP 24 AC 422 తన గ్రామం నుంచి మాడ్గులపల్లి మండల కేంద్రంలో గల HP పెట్రోల్ బంక్ కు వచ్చి డీజిల్ తీసుకుని వెళ్తుండగా రాజస్థాన్ ధాబా ఎదురుగా చేరేసరికి అతని వెనుక నుంచి MP 07 GB 2786 నంబర్ గల డ్రైవరు తన DCM ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి శేఖర్ బండిని వెనుక నుంచి టక్కరించగా అతని ముఖం పై ఎడమ భుజం పై రెండు చేతులుపై కుడి కాలుపై గాయాలై అక్కడికక్కడే మృతి మృతి చెందినట్లు ఎస్సై శోభన్ బాబు తెలిపారు.వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ హెచ్ ఓ తెలియజేయడం జరిగింది.

ఎస్‌జీఎఫ్ గేట్స్‌లో ప్రతిభ చాటిన శాస్త్ర విద్యార్థులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నిర్వహించిన ఎస్‌జీఎఫ్ మిర్యాలగూడ మండల స్థాయి స్కూల్ గేడ్స్‌లో శాస్త్ర స్కూల్ విద్యార్థులు ప్రతిభచాటారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన గేల్స్‌లో అండర్ 14 విభాగంలో బాలుర కబడ్డీ ప్రథమ బహుమతి,వాలీబాల్అండర్ 14విభాగంలో బాలరులు ద్వితీయ బహుమతి గెలుపొంది మిర్యాలగూడ ఎంఈవో బాలాజీనాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందచేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులను శాస్త్ర స్కూల్ ఛైర్మన్ ఎం.చంద్రశేఖర్, కరస్పాండెంట్ పి. శ్రీధర్‌రెడ్డి,ప్రిన్సిపాల్‌డి.మోహన్‌కృష్ణ, పి.సింధులు అభినందించారు. విద్యార్థుల గెలుపుకు కృషి చేసిన పీఈటీ జగన్‌ను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మహిళా కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లో మహిళా కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలంబా, రాష్ట్ర అధ్యక్షులు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో శనివారం నకిరేకల్ పట్టణంలో సభ్యత్వ నమోదును విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా సవరణ జాగ్రత్తగా నిర్వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఓటర్ జాబితా సవరణ జాగ్రత్తగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటీ కోరారు. శనివారం మధ్యాహ్నం స్థానిక ఎఆర్సి గార్డెన్స్ లో జరిగిన మిర్యాలగూడ పట్టణ, మిర్యాలగూడ, దామరచర్ల, వేములపల్లి, మాఢ్గులపల్లి, అడవిదేవులపల్లి మండలాల బూత్ లెవెల్ సూపర్వైజర్స్, బూత్ లెవెల్ ఆఫీసర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నందున ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగ కుండా పారదర్శకంగా, నిజాయితీగా ఓటు నమోదు, చేర్పులు, మార్పులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఇంటింటికీ తిరిగి చనిపోయిన, ఇల్లు మారిన, మరో చోటకు వెళ్లిన వారి పేర్లు తొలగించాలని ఆయన కోరారు. అదేవిధంగా జనవరి ఒకటి 2025 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకుల ఓటు నమోదు చేయాలని ఆయన కోరారు. సమావేశంలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి తహసీల్దార్లు ఎన్.హరిబాబు, ఎండీ. సాథత్, జవహర్, సురేష్, డిఎల్పిఓ రాఘవరావు, మిర్యాలగూడ, దామరచర్ల ఐసీడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్లు ఆర్.మమత, చంద్రకళ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ కల్పన తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తల కష్టాల్లో తోడుంటా : జీపీఆర్

నవతెలంగాణ-మాడుగులపల్లి

కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్త లకు,ఆపదలో ఉన్న గ్రామ ప్రజలకు అండగాఉండి కష్టనష్టాల్లో తోడుంటానని యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుషోత్తంరెడ్డి అన్నారు. మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు పెద్ద వెంకయ్య, పాల్వాయి సోమమ్మ లు ఇటీవల అనారోగ్యంతో చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న గడ్డం పురు షోత్తంరెడ్డి శనివారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఒక్కొక్కరికి రూ 5వేల చొప్పున పది వేల నగదు ఆర్థిక సహాయం అందజేసి అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్, గ్రామపంచాయతీ తాజామాజీ సర్పంచ్ మంగ యాదయ్య, ఉపసర్పంచ్ గున్ రెడ్డి మణెమ్మశ్రీనివాస్ రెడ్డి,నాయకులు వల్లపుదాసు జనార్దన్,షేక్ మేరాజ్ పాషా,షేక్ ఖాలీల్ పాషా,షేక్ రసూల్, షేక్ జానీ,మంగ నాగరాజు,మంగ జానయ్య, వల్లపుదాస్. యేసు, యాదయ్య, నూకపంగలచ్చయ్య, షేక్ ఆరిఫ్,షేక్ సుభాని పగిళ్ల రాంబాబు, మృతుల కుటుంబసభ్యులు వల్లపుదాసు ఇద్దయ్య కమలమ్మ, పాపయ్య ఎల్లమ్మ,లక్ష్మమ్మ, పాల్వాయి శ్రీనయ్య-శోభా, పాల్వాయి వెంకన్న సైదమ్మ, పాల్వాయి ముత్తయ్యమమత, పాల్వాయి మహేష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన కుంభం కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి

ఇటీవల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన జింకల యాదయ్య ముదిరాజ్, పంగ చిన్న కొండయ్య యాదవ్ ల కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య గౌడ్, నాంపల్లి హనుమంతు, ఎదుల్ల రాములు, గాధేపాక రమేష్, పన్నాల మల్లయ్య, దోటి సత్తయ్య, బెల్లి సత్తయ్య, ఈద శేఖర్, జింకల యాదయ్య, రాశిక వెంకటయ్య, గాదేపాక వేలాద్రి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేలు కలిసిన పలువురు నాయకులు

నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును హైదరాబాదులో వారి నివాసంలో కాంగ్రెస రాష్ట్రీ నాయకులు సామ అభిషేక్ రెడ్డి కలిశారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యేకు తెలియజేశానన్నారు 32 కోట్ల రూపాయలతో త్వరలో తిమ్మాపురం-సంగెం సంగెం-నూతనకల్‌లివరకు కోడూరు నాలుగు బ్రిడ్జిలను రోడ్డులిశంకుస్థాపన నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా అర్వపల్లి నుండి కొమ్మాల వరకు రోడ్డు పనులు చేయనున్నట్లుగా తెలియజేశారన్నారు.ఆయన వెంట ఆ పార్టీ జిల్లా నాయకులు మారోజు బ్రహ్మాచారి, సామ సతీష్ రెడ్డి, నిద్ర సంపత్ నాయుడు ఉన్నారు.

ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి,కౌన్సిలర్లు, ట్రైమ్స్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యంతరాలు, తప్పులు సరిచేసి ఆన్‌లైన్ చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ముసాయిదా ఓటర్ జాబితాలో అభ్యంతరాలు తప్పులను విచారణ చేసి ఈనెల 26 వరకు ఆన్లైన్ చేయాలని ఆర్డీవో వి.శ్రీనివాసులు అన్నారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటరులిస్టు అభ్యంతరాలపై పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, తహసీల్దార్ బండ కవిత, ఎంపీఓ మౌలానా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

తిరుమలగిరి : మున్సిపాలిటీలోని వాణిజ్య సముదాయాలైన షాప్స్, వివిధ రకాల అసోసియేషన్‌కు సంబంధించిన యాజమానులు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను పెట్టుకోవాలని సీఐ రఘువీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు సూచించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హల్ లో పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సీసీ కెమెరాల అవగాహనా కార్యక్రమంలో వారు మాట్లాడారు. తిరుమలగిరి చౌరస్తా లో, ప్రతి షాప్స్ లో సి సి కెమెరాలను తప్పనిసరిగా పెట్టాలన్నారు. సి సి కెమెరాలు షాప్ లలో పెట్టినట్లయితే క్రైమ్ జరిగినప్పుడు వెంటనే సమాచారం తెలుసుకోవచ్చన్నారు. మున్సిపాలిటికి సంబంధించిన గ్రామాలు అనంతారం, నందాపురం నెల్లిబండ తండ, మాలిపురం గ్రామాల్లోని ప్రధాన కూడల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ షాపుల యజమానులు, వ్యాపారస్తులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బుద్ధవనం సందర్శించిన భూటాన్ అధికారులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్ లో నిర్మించిన బౌద్ధ వారసత్వ థీమ్ పార్కు బుద్ధవనాన్ని భూటాన్ దేశపు పోలీస్ అధికారుల బృందం శనివారం నాడు సందర్శించారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, బుద్ధవనం ప్రత్యేక అధికారి ప్రకాష్ రెడ్డి తెలిపారు. భూటాన్ పోలీసు శాఖ డిప్యూటీ చీఫ్(ఫైనాన్స్)వాంగ్ చుక్లా , పోలీసు ఉన్నతాధికారి ఉగ్వేన్ రిక్ జిన్ నేతృత్వంలో ఆరుగురు పోలీసు అధికారుల బృందం బుద్ధ వనాన్ని సందర్శించారు. వీరు హైదరాబాదులోని సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీలో ప్రత్యేక శిక్షణను పూర్తిచేసుకుని బుద్ధవనం సందర్శనకై వచ్చారు . దీనిలో భాగంగా మహా స్తూపం చుట్టూ ఉన్న బౌద్ధ శిల్పాలను, లోపల ఉన్న బుద్ధ దాతు పేటికలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు , ప్రపంచ శాంతి కి బుద్ధవనం మహాస్తుప సందర్శన చక్కటి మార్గదర్శకంగా నిలుస్తుందని, ఈ పర్యటన తమకు ఎంతో తృప్తినిచ్చిందని, బుద్ధుని బోధనలు, బౌద్ధ వాస్తు శిల్ప సంస్కృతికి సంబంధించిన అనేక విషయాలు తెలుసుకునే అవకాశం దక్కిందని భూటాన్ పోలీస్ అధికారుల బృందం తెలిపారు. అంతకుముందు ఈ బృందం నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించి అనంతరం అక్కడ పునర్ నిర్మిత నిర్మాణాలైనా మహా స్థూపాన్ని , సింహళ విహారాన్ని సందర్శించారు .ఈ బృందానికి బుద్ధవనం ,నాగార్జునకొండ ,నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ చారిత్రక వివరాలను పర్యాటకశాఖ గైడు సత్యనారాయణ వివరించారు.